



# సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229

హైదరాబాద్, సంపుటి : 02 సంచిక : 03 ఎడిటర్ పాలగోని రాజేష్ శనివారం 25 -01-2025 పేజీలు : 8 వెల : 4-00



రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక

మీలో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
99493 60937,
9100900931


## కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

**మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే..కెసిఆర్ సిఎం**
**సిరిసిల్లలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కెటిఆర్**



రాజన్న **సాయి సూర్య** కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని మళ్లీ ఎన్నికలు రాగానే ప్రజలు తగిన నిర్ణయం తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని,

వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే, సిఎంగా కెసిఆర్ ఉంటారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎంఎల్ఏ కెటిఆర్ అన్నారు. సిరిసిల్లలో శుక్రవారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్ల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో స్థానిక తెలంగాణ భవన్‌లో వారిని సత్కరించారు

మిగతా 2లో




# తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయండి

- తెలంగాణ ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, పూర్తి ప్రణాళిక
- మెట్రో ఫేజ్-2 కింద ఆరు కారిడార్లను గుర్తించాం
- మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వండి
- కేంద్రమంత్రి ఖట్టర్‌తో సమీక్షలో సిఎం రేవంత్ విజ్ఞప్తి

హైదరాబాద్, **సాయి సూర్య**ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) 2.0 కింద తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయాలని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశ పట్టణ జనాభాలో ఎనిమిది శాతం ప్రజలు తెలంగాణలో ఉన్నారని సీఎం తెలిపారు. పీఏఎంవై (యూ)తోపాటు పట్టణాభివృద్ధి, విద్యుత్ శాఖల పనితీరుపై కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. బేగంపేటలోని హోటల్ ఐటీసీ కాకతీయలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ తో అర్బన్

మిగతా 2లో

## బడ్జెట్‌కు చకచకా ఏర్పాటు

**హల్వా వేడుకల్లో పాల్గొన్న నిర్మలా సీతారామన్**



న్యూఢిల్లీ, **సాయి సూర్య**
ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టబోయే కేంద్ర బ్జడెట్‌కు సంబంధించిన పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా ఏటా నిర్వహించే హల్వా వేడుకను నార్త్ బ్లాక్‌లో శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ వేడుకలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బడ్జెట్ తయారీ పక్రియలో పాల్గొన్న అధికారులకు, సిబ్బందికి హల్వాను నిర్మలా సీతరామన్ స్వయంగా పంచిపెట్టారు. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి, ఉన్నతాధికారులు తుహిన్‌కాంత్ పాండే, అజయ్ సేథ్ తదితరులు ఈ వేడుకలో పాలుపంచుకున్నారు. నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రవేశపెట్టడం ఇది వరుసగా ఎనిమిదోసారి. ఓ వైపు జీడీపీ వృది

మిగతా 2లో

## రథసప్తమికి తిరుమలలో భారీగా ఏర్పట్లు



- ఉదయం సూర్యప్రభ ..సాయంత్రం చంద్రప్రభ వాహనం
- అధికారులతో కలసి పరిశీలించిన ఇవో
- విఐపి బ్రేక్ దర్శనలకు అనుమతి ఉండదని వెల్లడి

2లో

## మెగా కృష్ణారెడ్డి కోసం దావోస్ వెళ్లాలా?

- గోదావరి జలాలు తరలిస్తుంటే ఏం చేస్తున్నారు
- బాబుకు రేవంత్ గురు దక్షిణ చెల్లిస్తున్నారా
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

మిగతా 2లో



హైదరాబాద్,**సాయి సూర్య**: మెగా కృష్ణారెడ్డి కంపెనీతో ఒప్పందానికి దావోస్ వెళ్ళాలా... అంటూ సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు చురకలంటించారు. జూబ్లీహిల్స్‌లో రోడ్డుకు అటు వైపు సీఎం రేవంత్ రెడ్డి ఉంటారని.. ఇటు వైపు మెగా కృష్ణారెడ్డి ఉంటారని వివరించారు. దావోస్ టూర్‌కు సీఎం రేవంత్ రెడ్డి దారి ఖర్చులు వృధా చేశారని మండిపడ్డారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే హరీష్ రావు విలేకర్లతో మాట్లాడుతూ.. గోదావరి జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకి అన్యాయం

## మీర్‌పేట్ మర్డర్ కేసులో మరింత లోతుగా విచారణ

- కాలిన స్థితిలో దొరికిన మాధవి వెంట్రుకలు
- ఇంట్లోనే కాల్చివేసినట్లు భావిస్తున్న పోలీసులు..
- డీఎన్ఏ పరీక్షల కోసం ల్యాబ్‌కు తరలింపు




హైదరాబాద్, **సాయి సూర్య**
హైదరాబాద్‌లోని మీర్‌పేట్ మహిళ మర్డర్ కేసులో సంచలన విషయాలు వెలుగుచూస్తున్నాయి. ఇప్పటికే పోలీసులు రెండుసార్లు సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేశారు. నిందితుడు గురుమూర్తి పోలీసులకు పొంతన లేని సమాధానాలు చెబుతున్నట్లు తెలుస్తోంది. గురువారం పిల్లల స్టేట్మెంట్‌ను రికార్డు చేశారు. సంక్రాంతికి ఊరెళ్లి వచ్చిన తర్వాత కూతురు అమ్మ ఎక్కడ అని అడిగితే తన తండ్రి మౌనంగా ఉండిపోయినట్లు చెబుతోంది.

ఇంట్లో భరించలేని దుర్వాసన వచ్చిందని పోలీసులకు చెప్పినట్లు సమాచారం. అటు, గురుమూర్తి ఇంటిని పోలీసులు మరోసారి తనిఖీ చేశారు. గురుమూర్తి తన భార్య మాధవి శరీర భాగాలను ఇంట్లోనే కాల్చిన ఆనవాళ్లను గుర్తించారు. మాధవిహెయిర్ శాంపిల్స్ కాలిన స్థితిలో దొరికాయి.

వీటికి డీఎన్ఏ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఆ నివేదిక ఆధారంగా నేర నిరూపణ సాధ్యమని భావిస్తున్నారు. ఇన్‌ఫ్రారెడ్ టెక్నాలజీ ద్వారా ఇంట్లో రక్తపు

మిగతా 2లో

## పేదల కోసం పరితపించిన కర్పూరీ ఠాకూర్



2లో

**జయంతి వేడుకల్లో మంత్రి కిషన్ రెడ్డి**


భారతరత్న కర్పూరి ఠాకూర్.. పేదల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

## పెట్టుబడుల చర్చలు కార్యరూపం దాల్చేలా ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలి



**-అధికారులకు సీఎం ఆదేశం**

## పసిడి ధరలు మరింత పైపైకి



**83వేలు దాటిన పదిగ్రాముల బంగారం ధర**

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
శనివారం 25 జనవరి 2025

# తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయండి

(మొదటి పేజి (తరువాయి)

అండ్ పవన్ సెక్టర్‌పై జరిగిన సమీక్షా సమావేశానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రపర్యటనలో ఉన్న కేంద్రమంత్రి ఖట్టర్ ఉదయం కరీంనగర్‌లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం హైదరాబాద్ చేరుకుని సిఎంతో సమీక్షించారు. పీఎంఏవై 2.0లో చేరిన తొలి రాష్ట్రమైన తెలంగాణ ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, పూర్తి ప్రణాళికతో సన్నద్ధంగా ఉన్నందున రాష్ట్రానికి 20 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. దేశంలోని మహా నగరాలైన ఢిల్లీ, చెన్నై, బెంగళూరుతో పోల్చితే హైదరాబాద్‌లో మెట్రో కనెక్టివిటీ తక్కువగా ఉందని, ఈ నేపథ్యంలో మెట్రో ఫేజ్–2 కింద ఆరు కారిడార్లను గుర్తించామని మనోహర్‌లాల్‌కు సీఎం




రేవంత్ రెడ్డి తెలిపారు. కారిడార్ –4: నాగోల్–శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), కారిడార్–5: రాయదుర్గం–కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), కారిడార్–6: ఎంజీబీఎస్–చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), కారిడార్–7: మియాపూర్–పటాన్‌చెరు (13.4 కి.మీ.), కారిడార్–8: ఎల్ బీ నగర్–హయత్ నగర్ (7.1 కి.మీ), కారిడార్– 9: రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం–ఫోర్త్ సిటీ (స్కిల్ యూనివర్సిటీ) (40 కి.మీ.) ఉన్నాయని వివరించారు. మొదటి అయిదు కారిడార్ల (76.4 కిమీ) కోసం డీపీఆర్లు పూర్తయ్యాయని కేంద్ర మంత్రి ఖట్టర్ దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి తెచ్చారు. ఈ కారిడార్ల నిర్మాణానికి రూ.24,269 కోట్లు వ్యయమవ ుతుందన్నారు. డీపీఆర్లు ఆమోదించడంతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యం (జేవీ) కింద చేపట్టి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంతోపాటు సమీపంలోని 27 పట్టణ పాలక సంస్థల పరిధిలో మురుగు నీటి నెట్‌వర్క్ నిర్మాణానికి రూ.17,212 కోట్లతో సమగ్ర మురుగునీటి మేజర్ ప్లాన్ (సీఎస్ఎంపీ) తయారు చేశామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

# మీర్‌పేట్ మర్డర్ కేసులో మరింత లోతుగా విచారణ

(మొదటి పేజి (తరువాయి)

పెమరకలు గుర్తించారు. నిందితుడు గురుమూర్తి పూటకో మాట చెబుతూ పొంతన లేని సమాధానాలు చెప్తుండడంతో పోలీసులు షాక్ అవుతున్నారు. తన భార్యను తానే చంపినట్లు నేరం అంగీకరించిన నిందితుడు.. ఆ తర్వాత ఆధారాలు ఏమైనా ఉన్నాయా.? అంటూ పోలీసులనే ప్రశ్నించినట్లు తెలుస్తోంది. తాను కోర్టులో తేల్చుకుంటానంటూ వారికి సవాల్ చేసినట్లు సమాచారం. అటు, ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. చుట్టుపక్కల వారు కొందరు ఇళ్లకు తాళాలు వేసుకుని బంధువుల ఇళ్లకు వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ప్రకాశం జిల్లా రాచర్ల మండలం జేపీ చెరువుకు చెందిన గురుమూర్తి ఈ నెల 15న భార్య వెంకటమాధవిని హత్య చేశాడు. వీరు రంగారెడ్డి జిల్లా మీర్ పేట్ పీఎస్ పరిధిలోని బాలాపూర్ మండలం జిల్లెలగూడ న్యూ వెంకటేశ్వర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. భార్యను చంపడానికి ముందే పిల్లలను పండగ సెలవులకు హైదరాబాద్‌లోనే ఉంటున్న తాతగారి ఇంటికి పంపేశాడు.

సంక్రాంతి రోజున భార్యను హత్య చేసిన అనంతరం మటన్ నరికే కత్తితో మృతదేహాన్ని ముక్కలు చేశాడు. ఆ తర్వాత శరీర భాగాలను కుక్కర్ లో ఉడికించాడు. అనంతరం వాటిని రోకలితో దంచి పొడి చేశాడు. ఆ పొడిని జిల్లెలగూడ చెరువులో పడేశాడు. ఈ నెల 17న అత్తగారికి ఫోన్ చేసి భార్య కనిపించడం లేదని చెప్పాడు. కూతురు అదృశ్యంపై వారు ఈ నెల 18న పోలీసులకు ఫిర్యాదు చేయగా.. విచారించిన పోలీసులు భర్త గురుమూర్తిపై అనుమానంతో తమదైన శైలిలో విచారించగా అసలు నిందితుడని తేలింది. భార్యను చంపడానికి ముందు ఓ కుక్కను చంపి ముక్కలుగా నరికి ట్రయల్ వేసినట్లు పోలీస్ విచారణలో వెల్లడైంది.

అయితే, తొలుత అనుమానంతోనే భార్యను హత్య చేసినట్లు భావించిన పోలీసులకు విచారణలో మరిన్ని విషయాలు తెలిశాయి. నిందితునికి మరో మహిళతో అక్రమ సంబంధం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. అందుకే తన భార్యను చంపి ఉంటాడని భావిస్తున్నారు. గురుమూర్తి ఫోన్ చూసిన పోలీసులకు దీనిపై ఓ క్లారిటీ వచ్చింది.

# బడ్జెట్‌కు చకచకా ఏర్పాటు



(మొదటి పేజి (తరువాయి)

ధ మందగించిన వేళ (6.4 శాతం నమోదు కావొచ్చని అంచనా) 2025–26 ఆర్థిక సంవత్సరానికి ఆమె బడ్జెట్ ప్రతిపాదించనున్నారు. ఈ సారి కూడా డిజిటల్ రూపంలోనే బ్జడెట్ ప్రవేశపెట్టనున్నారు. గడిచిన నాలుగు బడ్జెట్లుగా ఇదే పద్ధతిని అనురిస్తున్నారు. బ్జడెట్ తయారీలో ప్రత్యక్షంగా పాల్గొనే అధికారులు, సిబ్బంది – పార్లమెంట్‌లో దానిని ప్రవేశపెట్టేవరకు ఆ నార్త్ బ్లాక్‌లోనే ఉంటారు. వారు బయటకు వెళ్లడానికి వీలుండదు. వారు ఎల్లప్పుడూ సీసీటీవీ కెమెరాలు, భద్రతా సిబ్బంది నిఘాలో ఉంటారు. కనీసం వారు ఫోన్ చేయడానికి కూడా వీలుండదు. ఒకసారి పార్లమెంట్‌లో నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రసంగం పూర్తయిన తర్వాతే వీరు బయటకు వస్తారు. అంటే దాదాపు మరో వారం రోజుల పాటు వీరికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు

ఉండవన్నమాట. 1950లో బ్జడెట్లోని ముద్రణ పక్రియ కొనసాగుతున్న సమయంలో లీక్ అవ్వడంతో ఈ లాక్–ఇన్ నిర్ణయం తీసుకున్నారు.

## పేదల కోసం పరితపించిన కర్పూరీ ఠాకూర్

హైదరాబాద్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కర్పూరి ఠాకూర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద కిషన్ రెడ్డి, పార్టీ శ్రేణులు నివాళులు అర్పించారు. తర్వాత బీజేపీ–2025 డైరీని కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో కర్పూరి ఠాకూర్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నా మన్నారు. సోషలిస్టు నాయకుడిగా విద్యార్థి దశలోనే కర్పూరి అనేక పోరాటాలకు రూపకల్పన చేశారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ బడుగు, బలహీన వర్గాల కోసం జీవితాన్ని అంకితం చేశారని చెప్పారు. బిహార్‌కు విద్యాశాఖ మంత్రిగా, రెండు సార్లు ముఖ్యమంత్రిగా సేవలు అందించారని.. అప్పట్లోనే విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.దేశ వ్యాప్తంగా భాజపా అధ్వర్యంలో కర్పూరి ఠాకూర్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. విద్యార్థి దశలోనే ఆయన అనేక పోరాటాలకు రూపకల్పన చేశారు. ఎఅంకితం చేశారు. బిహార్ రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రిగా సేవలు అందించిన ఆయన.. అప్పట్లోనే విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారు.

# మెగా కృష్ణారెడ్డి కోసం దావోస్ వెళ్లాలలా?

(మొదటి పేజి (తరువాయి)

జరుగుతుంటే.. రేవంత్ సర్కార్ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందంటూ నిప్పులు చెరిగారు. ఏపీని ఆపడం చేతకాకుంటే.. అఖిల పక్షాన్ని తీసుకు వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు సూచించారు. ఈ వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి.. గురదక్షిణ చెల్లించుకొంటున్నట్లు అనుమానం కలుగుతోందని హరీష్ రావు అభిప్రాయపడ్డారు. బనకచర్ల ద్వారా 200 టీఎంసీలను ఆంధ్రప్రదేశ్‌కు తరలించుకు పోతుంటే.. రేవంత్ రెడ్డి మౌనంగా ఉండడం వెనుక కారణం ఏమిటని ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నదే నీళ్లు, నిధులు, నియామకాల కోసం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి విషయంలో నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని హరీశ్‌రావు మండిపడ్డారు. గోదావరి నీళ్లను పెన్నాకు తీసుకెళ్లేందుకు ఏపీ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది అని హరీశ్‌రావు తెలిపారు. గోదావరి నీళ్లను ఏపీకి తీసుకెళ్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది..? బనకచర్ల ఆపాలని ఏపీకి కనీసం లేఖ కూడా రాయలేదు సీఎం రేవంత్ రెడ్డి. నాలుగు ప్రాజెక్టులకు నీళ్ల కేటాయింపులు పెండింగ్‌లో ఉన్నాయి.

ప్రాజెక్టులకు అనుమతుల సాధనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. బనకచర్లకు నిధుల కోసం చంద్రబాబు కేంద్రానికి లేఖలు రాశారు. చంద్రబాబు లేఖపై కేంద్రంలో దస్త్రం కదులుతోంది. చంద్రబాబు నవంబర్‌లో లేఖ రాస్తే సీఎం రేవంత్ ఏం చేశారు..? బనకచర్లపై ఏపీ ముందుకెళ్తుంటే సీఎం రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారు..? బనకచర్లతో తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతుంది. బనకచర్లపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది అని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా జలాల విషయంలో సెక్షన్ 3ని సాధించిందే కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ అని హరీశ్‌రావు తెలిపారు. ఇప్పుడు సెక్షన్ 3పై ఏపీ సుప్రీంకోర్టుకు వెళ్లింది. ఏపీ సుప్రీంకోర్టుకు వెళ్తే కనీసం కేవియట్ వేయరా..? ప్రభుత్వాన్ని అధికారులు సరిగ్గా మార్గదర్శకత్వం చేయట్లేదు. మంచి అడ్వకేట్లను పెట్టి సెక్షన్ 3 విషయంలో వాదించాలి కదా..? సాగునీటి మంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి విఫలమయ్యారు.

మేడిగడ్డను పండబెట్టారు.

. పాలమూరును పక్కకు పెట్టారు. ఇప్పటికైనా నదీ జలాలపై రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి. అఖిలపక్షం వేస్తే సహకరిం చేందుకు సిద్ధంగా ఉన్నామని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి




(మొదటి పేజి (తరువాయి)

. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ..పదవీకాలం పూర్తయిన మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. బిఆర్ఎస్‌కు పోయింది అధికారమే కానీ ప్రజల అభిమానం కాదని, మనలోని పోరాట పటిమ దూరం కాలేదని అన్నారు. కాంగ్రెస్‌తో బిఆర్ఎస్‌ను ప్రజలు పోల్చుకుని చూస్తున్నారని, గత పాలనలో ప్రజలు ఒక్కరోజు కూడా కష్టాలు పడలేదన్నారు.

కాంగ్రెస్ అబద్ధసే హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రామసభల్లో ప్రజలు కాంగ్రెస్‌పై తిరుగబడుతున్నారని అన్నారు. ప్రజాపాలనలో గత సంవత్సరం డిసెంబర్ నెలలో కోటి ఆరు లక్షల మంది దగ్గర దరఖాస్తులు తీసుకోగా, వాటిని బుట్టదాఖలు చేసి మళ్లీ దరఖాస్తులు కోరడంతో కేవలం జిరాక్స్ సెంటర్ల వారు మాత్రమే బాగుపడుతున్నారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ఏడాది పాలనలో రూ. లక్షా 40 వేల కోట్లు అప్పులు తెచ్చారన్నారు. గ్రామాల, పట్టణాల అభివృద్ధికి కొత్తగా నిధులివ్వకపోగా గతంలో బిఆర్ఎస్ ఇచ్చిన నిధులను నిలిపివేశారన్నారు. తులం బంగారం ఎటుపాయె అన్నారు.100 రోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని 400 రోజులు గడిచినా ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు.ఈ కార్యక్రమంలో పారర్టీ నాయకులు చల్మెడ లక్ష్మీనర్సింహారావు, మాజీ ఎంఎల్ఏ సుంకె రవిశంకర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఛైర్‌పర్సన్లు జిందం కళచక్రపాణి, రామతీర్థపు మాధవిరాజు, కౌన్సిలర్లు ఇతరులు పాల్గొన్నారు.

## పెట్టుబడుల చర్చలు కార్యరూపం దాల్చేలా ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలి

అమరావతి, దావోస్ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రపంచ ఆర్థిక సదస్సులో ఆయా సంస్థలతో జరిగిన చర్చలు, ప్రతిపాదనలు కార్యరూపం దాల్చడంపై దృష్టి పెట్టారు. గన్నవరం విమానాశ్రయం నుంచి ఉండవల్లి నివాసానికి చేరుకన్న చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, సీఎంఓ అధికారులతో దావోస్ పర్యటనపై చర్చించారు. మూడు రోజుల పాటు ఆయా కంపెనీల సీఈఓలు, ఛైర్మన్‌లు, ప్రతినిధులతో వివిధ రంగాల్లో పెట్టుబడులపై జరిపిన చర్చలను అధికారులకు వివరించారు. మౌలిక సదుపాయాలు, మారిటైం హబ్, ఏఐ యూనివర్సిటీ, జీసీసీ, డేటా సెంటర్, ఫుడ్ ప్రాసెసింగ్, కోర్ ఇంజనీరింగ్, తయారీ, ఫార్మా, గ్రీన్ ఎనర్జీ, ఈ కామర్స్, ఇన్నోవేషన్, ఎడ్యుకేషన్ రంగాల్లో ఆయా సంస్థల ప్రతినిధులతో జరిపిన చర్చలను అధికారులకు తెలిపి, రానున్న ఆరు నెలల కాలంలో వాటిని ముందుకు తీసుకెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు.దిగ్గజ కంపెనీల సీఈఓలతో జరిగిన చర్చలపై సంతృప్తిని వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయా ప్రతిపాదనలు కార్యరూపం దాల్చి, పెట్టుబడులు పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్ధేశం చేశారు. కంపెనీలతో నిరంతరం సమీక్షలు, సంప్రదింపులు జరపడం ద్వారా పెట్టుబడులు కార్యరూపం దాల్చేలా చూడాలని, వీటిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సీఎస్ విజయానంద్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

## పసిడి ధరలు మరింత పైపైకి

న్యూఢిల్లీ,జనవరి 24: బంగారం ధర మరోమారు అందనంతంగా అమాంతంగా మరింత పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో దీనికి భారీగా డిమాండ్ ఏర్పడింది. దీంతో దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల పసిడి ధర రూ.83 వేలు దాటింది. ఈ మార్కు దాటడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. 99.9 స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల పసిడి రూ.200 పెరిగి రూ.83,100కి చేరుకున్నట్లు ఆలిండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. క్రితం ట్రేడింగ్‌లో రూ.93,500గా ఉన్న వెండి కిలో తాజాగా రూ.94 వేల మార్కుకు చేరుకుంది. అంతర్జాతీయ విపణిలో బంగారం ఔన్సు 2780 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. వెండి 31.32 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన ట్రంప్ టారిఫ్‌ల విషయంలో ఎలా వ్యవహరిస్తారనే అంశంపై ఇంకా అనిశ్చితి కొనసాగుతోంది.

## రథసప్తమికి తిరుమలలో భారీగా ఏర్పట్లు

తిరుమల,జనవరి24 ఫిబ్రవరి 4వ తేదీన తిరుమలలో జరగనున్న రథసప్తమి ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని టీటీడీ ఈవో జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో శుక్రవారం అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరితో కలిసి వివిధ విభాగాల అధికారులతో ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. రథసప్తమి రోజున ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏడు వాహనాలపై శ్రీ మలయప్ప స్వామి వారు ఊరేగింపు ఉంటుందని తెలిపారు. భక్తులు గ్యాలరీలోకి ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అనంతరం అధికారులతో కలిసి నాలుగు మాడ వీధుల్లో ఏర్పాట్ల పరిశీలించారు. రథసప్తమి సందర్భంగా పలు సేవలు, ప్రివిలేజ్ దర్శనాలు రద్దు చేసినట్లు ఈవో పేర్కొన్నారు. అష్టదళ పాద పద్మారాధన, కళ్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను రద్దు చేసినట్లు వెల్లడించారు

సూర్య
తెలుగు దిన పత్రిక
శనివారం 25
జనవరి 2025

# ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అందాలి.

**-167/1లోని ప్రభుత్వ స్థలంలో ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి :బీజేపీ నాయకులు కందాల బలదేవరెడ్డి**




తుర్కయంజాల్,సూర్య న్యూస్ :ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని, దరఖాస్తుదారులు ఇంకా చాలా మంది ఉన్నారని, గడువను మరిన్ని రోజులు పొడిగించాలని బీజేపీ సీనియర్ నాయకుడు కందాల బలదేవరెడ్డి అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశం లోబలదేవరెడ్డిమాట్లాడుతూ కోహెడలో లబ్దిదారులకు 167/1లోని ప్రభుత్వ స్థలంలో ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సూచించారు.
కేవలం రెండుమూడు రోజులే గ్రామ సభలు నిర్వహించడం వల్ల పేదలు దరఖాస్తు చేసుకోలేకపోయారని అలాగే అధికారులు దరఖాస్తులు తీసుకున్నా... అంగీకరణ పత్రం ఇవ్వకపోవడం పట్ల ప్రజల్లో అనుమానాలు రేకెత్తుతున్నాయన్నారు. అర్హులందరికీ 60గజాల చొప్పున స్థలం ఇచ్చి, రూ. 5లక్షలతో ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీఎస్ వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, నాయకులు భిక్షపతి, సింగిరెడ్డి రాంరెడ్డి, సామల యుగంధర్‌రెడ్డి, కొమిరిశెట్టి, దయాకర్, శ్యామల, యూసుఫ్‌రెడ్డి, కొత్త జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ దినోత్సవం విజయవంతం చేద్దాం..



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (జనవరి 24)
నేడు శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కేశంపేట మండలము నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నుండి 9:45 ని లకు విద్యార్థులచే ర్యాలీగా నినాదాలతో కేశంపేట చౌరస్తా వరకు మానవహారం ఏర్పాటు చేసి ఓటర్ ప్రతిజ్ఞ కార్యక్రమం ఉంటుంది అని కేశంపేట్ మండల తహశిల్దార్ ఓ ప్రకటనలో తెలిపారు.

## నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొననున్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్ నగర్ సూర్య టుడేన్యూస్ ప్రతినిధి (జనవరి 24) కేశంపేట్ మండల పరిధిలోని గ్రామాలలో పలుఅభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్న షాద్నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్. భైరా?న్ పల్లి గ్రామంలో ఉదయం 9 గంటలకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 12.00 లక్షల తో నిర్మించే అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు ఉదయం 9:30 కు కొత్తపేట గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 39.00 లక్షల ఎస్ ఎస్ ఏ నిధులతో నిర్మించే అదనపు తరగతుల నిర్మాణానికి భూమి పూజ చేస్తారు.
10:00 గంటలకు నిర్ధవెల్లి గ్రామం లో ఎస్ డి ఎఫ్ నిధులతో నిర్మించే డాక్టర్ బి.ఆర్ యువజన భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. అదేవిధంగా ఉదయం 10:30 తొమ్మిది రేకుల గ్రామంలో 10.00 లక్షల ఎస్ డి ఎఫ్ నిధులతో నిర్మించే ముదిరాజ్ సంఘ భవన నిర్మాణం, తొమ్మిది రేకుల నుండి కాకునూరు వరకు బీటీ రోడ్డు కు భూమి పూజ కార్యక్రమం, అనంతరం సుందరాపూర్ గ్రామంలో 20.00 లక్షల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించే నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి తెలిపారు.

## స్నేహమేరా జీవితం- స్నేహితునికి సన్మానం



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (జనవరి 24):
షాద్ నగర్ గ్రేడ్ -1 గ్రంథాలయ కమిటీ, ఆర్గనైజర్ ,మీడియా సెక్రెటరీ, దర్శన్ గౌడ్ నియమించినందుకు షాద్ నగర్ మెయిన్ రోడ్ లో కె ఎస్ ట్రేడర్స్ యజమాని కడియాల వీరన్న ఆధ్వర్యంలో, స్నేహితులు జి మోహన్ కుమార్ రాజు ప్రేమ్ స్నేహితులు దర్శన్ గౌడ్ ను సన్మానించారు. గౌడు ను గుర్తించి గ్రంథాలయ కమిటీలో స్థానం కల్పించినందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్నకు ,నాయకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శ న్ గౌడ్ ఆనందం వ్యక్తం చేస్తూ స్నేహితులను అభినందించారు

# ఐదు సంవత్సరాల కాలంలో పాలకవర్గం చేసిన అభివృద్ధి పనులు అమోఘం.

**ఏడాది కాలంలోనే రూ.. 250 కోట్ల అభివృద్ధి పనులు:**
**-అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు.:ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి-**
**- సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధి:మల్ రెడ్డి రాం రెడ్డి.**
**- మున్సిపాలిటీకి రెండుసార్లు అవార్డులు రావడం సంతోషం.**




తుర్కయంజాల్, సూర్య న్యూస్ :
బీఆర్ఎస్ హయాంలో నాలుగేళ్ల కాలంలో మున్సిపాలిటికి కేవలం రూ. 130కోట్లు కేటాయించారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో రూ. 250కోట్లు తీసుకొచ్చి అభివృద్ధి చేసిన ఘనత తమకే దక్కుతుంద ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి అన్నారు.
శుక్రవారం పురపాలక సంఘం చివరి కౌన్సిల్ సమావేశాన్నిబ్రాహ్మణపల్లి రోడ్డులోని పరిణయ కన్వెన్షన్ హాల్‌లో చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ
గత ప్రభుత్వ హయాంలో పురపాలక సంఘానికి అరకొర నిధులే వచ్చాయని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 250 కోట్ల రూపాయలకు పైగా నిధులు తెచ్చి తుర్కయాంజాల్ మున్సిపాలిటీ లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు గత బీఆర్ఎస్ హయాంలో వచ్చే ఏడాది కాలంలో మరో రూ. 100కోట్లతో అభివృద్ధి పనులు చేయిస్తామని తెలిపారు. ఇప్పటికే రూ. 50కోట్ల పనులకు తీర్మానాలు చేశామన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, కొందరు కావాలనే ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.



అర్హులందరికీ సొంతింటి కల నెరవేరుస్తామని తెలిపారు. నియోజకవర్గంలో ఐదేళ్ల కాలంలో 20వేల ఇళ్లు ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ
మున్సిపాలిటీలో సీసీ రోడ్లు, యూజీడీ పనులకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు
సీఎం రేవంత్ సహకారంతో మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు.
ఐదేళ్ల కాలంలో మున్సిపాలిటీని అభివృద్ధిలో ముందుంచామన్నారు.
తుర్కయంజాల్ నుంచి తొర్రూర్ వరకు, ఇంజాపూర్ నుంచి మునగనూర్ వరకు రోడ్ల పనులు త్వరలో ప్రారంభమవుతాయన్నారు ప్రతి వార్డుకు సరాసరిగా రూ. 7కోట్ల పైచిలుకు నిధులు వెచ్చించామన్నారు. అలాగే హయత్‌నగర్ నుంచి మునగనూర్, తొర్రూర్ మీదుగా కోహెడ ఔటర్ రింగ్ రోడ్ వరకు 100 ఫీట్ల రహదారి నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుందని తెలిపారు.
చైర్ పర్సన్ అనురాధ మాట్లాడుతూ తన హయాంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీకి రెండుసార్లు అవార్డులు రావడం, రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకోవడం సంతోషాన్నిచ్చిందన్నారు.
తుర్కయంజాల్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడంలో ప్రజల సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అమరేందర్‌రెడ్డి, టీశాట్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరితాధన్‌రాజ్‌గౌడ్, రంగారెడ్డి జిల్లా కౌన్సిలర్ అసోసియేషన్ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, టిపిసిసి సభ్యులు, కౌన్సిలర్ కాకుమాను సునీల్, కౌన్సిల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, బీజేపీ ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలత అనిల్‌కుమార్, కౌన్సిలర్లుతాళ్లపల్లి సంగీతమోహన్‌గుప్త, మర్రి మాధవి మహేందర్‌రెడ్డి, పుల్లగుర్రం కీర్తనావిజయానంద్‌రెడ్డి, వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి,సిద్దాల జ్యోతి జంగయ్య, మేతరి అనురాధ దర్శన్,
నారని కవితాశేఖర్‌గౌడ్,
బొక్క శ్రీలత గౌతమ్‌రెడ్డి, రేవల్లె హరితాయాదగిరి, బొక్క రవీందర్‌రెడ్డి, గుండా భాగ్యమ్మధన్‌రాజ్, , నక్క శివలింగంగౌడ్, కొంద్రు మల్లేశ్, కంబాలపల్లి ధన్‌రాజ్, మేనేజర్ శ్రీధర్ రెడ్డి,
మున్సిపల్ డీఈ భిక్షపతి, ఆర్. ఓ శ్రీనివాస్ ఏఈ చంద్రశేఖర్‌రెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ హరీశ్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు,నాయకులు కుంట గోపాల్‌రెడ్డి, సామ భీంరెడ్డి, వంగేటి గోపాల్‌రెడ్డి, బొక్క వంశీధర్ రెడ్డి, 19 వ వార్డు ఇంచార్జ్ వెంకట్ రావు,కొంతం వెంకటరెడ్డి (జానీ), వెంకటేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం పురపాలక సంఘంలో వీడుకోలు సందర్భంగా ముందస్తుగా మీడియా సమావేశం

## రెండు రోజుల్లో ముగియనున్న పురపాలక సంఘం పాలకవర్గం పదవీకాలం.

**- చైర్ పర్సన్ కప్పరి స్రవంతిని కౌన్సిలర్లు శాలువాలతో సన్మానించి జ్ఞాపిక అందజేత.**
**-జరిగిన అభివృద్ధి పనుల నివేదికను చదివి వినిపించిన చైర్ పర్సన్ కప్పరి స్రవంతి.**




ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 24ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో 2020 నుండి 2024 వరకు మున్సిపాలిటీ లోని 24 వార్డులలో వివిద అభివృద్ధి పనులను దాదాపు రూ. 71.00 కోట్లతో చేపట్టడం జరిగిందని ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ కప్పరి స్రవంతి మాట్లాడుతూ
రూ. 20.00 కోట్ల వరకు వివిద అభివృద్ధి పనులు ప్రస్తుతం జరుగుచున్నాయని,
రూ. 68.00 కోట్లు వివిద అభివృద్ధి పనులు టెండర్ దశలో ఉన్నాయన్నారు.
దాదాపు రూ. 10.00 కోట్ల పనులు పరిపాలన ఆమోదము దశలో ఉన్నాయని తెలిపారు.
ఈ 5 సంవత్సరములలో అభివృద్ధి పనులకు మొత్తం విలువ రూ. 169.20 కోట్లు ఎన్నో సంక్షేమ కార్యక్రమలు ఎన్నో సేవా కార్యక్రమాలు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ప్రజలు చేసే భాగ్యం మున్సిపాలిటీ ప్రజలు నాకు ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ నిరంతరం ప్రజల సేవకై అంకితంగా ఉంటానని, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని గౌరవ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సారథ్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎంతో అభివృద్ధి చెందుతుందని రాబోయే రోజులలో ఇబ్రహీం పట్నం చౌరస్తా నుండి నాగన్ పల్లి ఆక్టోపస్ వరకు ఫోర్ లైన్ రోడ్డు పనులు మొదల వుతా యని, మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అంబేద్కర్ భవన్, సబ్ రిజిస్టర్, వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ భవన్, వివిధ వార్డులో ఉన్న అన్ని భవనలకు నిధులు కేటాయించామని అవి త్వరలోనే మొదలవుతాయని తెలియజేసిన మున్సిపల్ చైర్మన్.




ఈ కార్యక్రమంలో కమిషనర్ రవీందర్ సాగర్, వైస్ చైర్మన్ బర్లమంగా జగదీశ్వర్ యాదవ్, కౌన్సిలర్లు ఈర్లపల్లి సునీత వెంక రెడ్డి, నీళ్ల భాను గౌడ్, నాయిని సత్యనారాయణ, నీలం శ్వేతా బాలు, పంది శంకరయ్య, ఆకుల మమత ఆనంద్, మహమ్మద్ సుల్తానా బేగం మక్బూల్,యాచారం సుజాత రవి, నరాల విశాల విద్యాసాగర్,
భర్తకి జగన్, కసర ముని పద్మ మల్లేష్, నల్లబోలు మమత శ్రీనివాస్ రెడ్డి ,అల్వాల్ జ్యోతి, శ్రీలత రాంబాబు, కో ఆప్షన్ టేకుల రామ్ రెడ్డి,మహమ్మద్ మోబిన్, మున్సిపల్ స్టాప్ పాల్గొన్నారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
శనివారం 25
జనవరి 2025

# ఘనంగా మున్సిపల్ పాలక వర్గం వీడ్కోల్ సన్మాన సమావేశం

**-కౌన్సిలర్లు అభివృద్ధి కి చేసిన కృషి గొప్పది.**
**-రానున్న రోజుల్లో మారనున్న మున్సిపల్ రూపు రేఖలు:ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి.**
**-అన్ని కాలనీలలో మౌలిక వసతులు కల్పనకుకృషి :మల్ రెడ్డి రాంరెడ్డి.**

తుర్కయంజాల్, సూర్య న్యూస్ :
తుర్కయంజాల్ పురపాలక సంఘం వీడ్కోల సన్మాన సమావేశం. చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రామిరెడ్డి అధ్యక్షతన రాగన్నగూడా లోని పరిణయ కన్వెన్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో కౌన్సిలర్లు అభివృద్ధి చేసిన కృషి గొప్పదని, రానున్న రోజుల్లో పురపాలక రూపు రేఖలు మారుతాయాన్నారు.అనంతరం మల్ రెడ్డి రాం రెడ్డి మాట్లాడుతూ అన్ని కాలనీలలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తామని అభివృద్ధి కొరకు కౌన్సిలర్ల కృషి వెలకట్ట లేదన్నారు పలువురు కౌన్సిలర్లు ప్రసంగిస్తూ, ఈ 5 సంవత్సరాల కాలం. చైర్ పర్సన్ చేసిన సేవలు గొప్పవని, మున్సిపల్ అభివృద్ధికి చైర్ పర్సన్ ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రముం లో వైస్ చైర్ పర్సన్ హరిత ధనరాజ్ గౌడ్, కమీషనర్ అమరేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిలర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివ కుమార్, టి.పి. సి. సి సభ్యులు,కౌన్సిలర్ కాకుమాను సునీల్,కౌన్సిల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, బీజేపీ ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలత అనిల్‌కుమార్, కౌన్సిలర్లు పుల్లగుర్రం కీర్తనావిజయానంద్‌రెడ్డి,గుండా భాగ్యమ్మధన్‌రాజ్,వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి, తాళ్లపల్లి సంగీతమోహన్‌గుప్త,మర్రి మాధవి మహేందర్‌రెడ్డి, బొక్క శ్రీలత



గౌతమ్‌రెడ్డి, రేవల్లె హరితాయాదగిరి, మేతరి అనురాధ దర్శన్, బొక్క రవీందర్‌రెడ్డి,నక్క శివలింగంగౌడ్, నారని కవితాశేఖర్‌గౌడ్, కొండ్రు మల్లేశ్, కంబాలపల్లి ధన్‌రాజ్, నాయకులు కుంట గోపాల్‌రెడ్డి, సామ భీంరెడ్డి, వంగేటి గోపాల్‌రెడ్డి, కొంతం వెంకటరెడ్డి (జానీ), వెంకటేష్ యాదవ్, 19 వ వార్డు ఇంచార్జ్ వెంకట్ రావు, బొక్క వంశీధర్ రెడ్డి, గౌని రాము గౌడ్, మున్సిపల్ డీఈ భిక్షపతి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్. ఓ శ్రీనివాస్,ఏఈ చంద్రశేఖర్‌రెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ హరీశ్ వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెడు చేసే వారికి పార్టీలో స్థానం లేదు


**కొత్తూరు కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, మండల అధ్యక్షులు గొంగల్ల హరినాథ్ రెడ్డి**

**మహిళలను లోబరుచుకునే ఆరోపణల నేపథ్యంలో మహేందర్ పై వేటు**




కొత్తూరు, సూర్య టుడే (జనవరి 24)
నిత్య పెళ్లి కొడుకుగా మారి అనేక అక్రమాల ఆరోపణలు ఎదుర్కొంటూ పాలు కేసుల్లో కీలక వ్యక్తిగా మారినా కొత్తూరు కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఉప అధ్యక్షుడు వసుపుల మహేందర్ అలియాస్ తిమ్మాపూర్ మహేందర్ ను కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేసింది.పార్టీకి చెడ్డ పేరు ఆపాదించే విధంగా తయారై అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న గాలి గూడెం మహేందర్ పార్టీలో కొనసాగితే పార్టీకే చెడ్డ పేరు వస్తుంది అన్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్, మండల అధ్యక్షులు గొంగల్ల హరినాథ్ రెడ్డి, శుక్రవారం సస్పెండ్ చేస్తూ మీడియాకు ప్రకటన విడుదల చేశారు.ఓ మహిళను నమ్మించి మోసం చేసి బెదిరింపులకు పాల్పడ్డ కేసులో మహేందర్ ను పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపారు.ఈ నేపథ్యంలో మీడియాలో ప్రధానంగా మహేందర్ గురించి వార్తలు కూడా వెలుగుచూశాయి. మహేందర్ రియల్ ఎస్టేట్ వ్యాపార రంగంలో ఎంతోమందికి అన్యాయం చేశాడనే ఫిర్యాదులు కాంగ్రెస్ పార్టీని చుట్టుముట్టాయి.మరి కొంతమంది మహిళలు కూడా కొందరు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.అదేవిధంగా పోలీస్ స్టేషన్ కు కూడా మహేందర్ బాధితులు ఫిర్యాదుల పర్వాన్ని కొనసాగిస్తున్న నేపథ్యంలో భవిష్యత్తులో మహేందర్ లాంటి చెడ్డవాళ్ళు కాంగ్రెస్ పార్టీలో ఉంటే పార్టీకే చెడ్డ పేరు వస్తుందన్న భావనతో స్థానిక నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మహేందర్ ను సస్పెండ్ చేశారు.మహేందర్ రియల్ ఎస్టేట్ లావాదేవీలకు పార్టీకి కూడా ఎలాంటి సంబంధం ఉండదని అతడు వ్యక్తిగతంగా మంచి ప్రవర్తన లేకుండా ఎంతోమందిని ఇబ్బందులకు గురిచేసిన విషయాలు తమ దృష్టికి వస్తున్నాయని,మరి కొంతమంది బాధితులు కూడా ఉన్నట్టు సూచనప్రాయంగా చెబుతున్నారు.ఈ నేపద్యంలో పార్టీవేటు వేయక తప్పలేదు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ కోశాధికారి చింత సాయి తేజశ్వర్, రాజు, పాశం కృష్ణ, జెనిగ శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రిపోర్టర్ దర్శన్ గౌడ్ ను సన్మానించి న కొండారెడ్డిపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు



తార్నాక శ్రీనివాసరావు, వట్టేల లింగం యాదవ్

షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (జనవరి 24)
షాద్ నగర్ గ్రేడ్ 1 గ్రంథాలయ శాఖ ఆర్గనైజర్, మీడియా సెక్రటరీ గా ఎన్నికైన సీనియర్ జర్నలిస్ట్ అల్వాల దర్శన్ గౌడ్ ను కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామ వాసులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తార్నాక శ్రీనివాసరావు, గ్రామ ఉపాధ్యక్షుడు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ వటెలలింగం యాదవ్ మరియు లింగం ముదిరాజ్ చెన్నయ్య లు శాలువాతో ఘనంగా సన్మానించాచి. మిఠాయిలు తినిపించారు. నియోజకవర్గస్థాయిలో పదవి పొందినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో అయన మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దర్శన్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రంథాలయ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. తనకు పదవి రావడానికి సహకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. షాద్ నగర్ మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ బాబర్ అలీ ఖాన్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, కే. చెన్నయ్య, కేశంపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేశం, సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వరప్ప, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, లకు అభినందనలు తెలిపారు.

## రిపోర్టర్ దర్శన్ గౌడ్ కు సన్మానం.



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (జనవరి 24)
షాద్ నగర్ గ్రేడ్ 1 గ్రంథాలయ శాఖ ఆర్గనైజర్, మీడియా సెక్రటరీ గా ఎన్నికైన సీనియర్ జర్నలిస్ట్ అల్వాల దర్శన్ గౌడ్ ను కేశంపేట మండల కేంద్రంలో మండల జర్నలిస్టులు శాలువాతో ఘనంగా సన్మానించారు. తోటి మిత్రుడు నియోజకవర్గస్థాయిలో పదవి పొందినందుకు జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో అయన మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దర్శన్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రంథాలయ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. తనకు పదవి రావడానికి సహకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ అశోక చక్రవర్తి, రమేష్ గౌడ్, లక్ష్మణ్ ముదిరాజ్, రాజశేఖర్, రామకృష్ణ, అంజనేయులు, నరేందర్ గౌడ్, రమేష్, పాల్గొన్నారు.

## మాడ్గి గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమం




జహీరాబాద్, సూర్య టుడేన్యూస్ జనవరి 24
మోగడంపల్లి మండలంలోని మాడ్గి గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అర్షద్ జమా పటేల్, ఎం.పీ.డి.ఓ మహేష్, ఆర్.ఐ సాయి కిరణ్, ఏ.ఓ సరస్వతి, ఎస్.ఐ చిరుగపల్లి రాజశేఖర్ రెడ్డి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలతో కలిసి సమన్వయంతో, గ్రామాభివృద్ధికి సంబంధించి వివిధ అంశాలపై చర్చలు జరిగాయి.

## భువన్ క్రికెట్ పోటీలో ఉడ్బల్ జట్టు గెలుపు



జహీరాబాద్, సూర్య న్యూస్ జనవరి 24
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని సత్వార్ గ్రామంలో జరుగుతున్న భువన్ క్రికెట్ టోర్నమెంట్ లో ఉడ్బల్ జట్టు ఫైనల్లో విజయం సాధించింది. ఉడ్బల్ సత్వార్ జట్ల మధ్య జరిగిన పోటీలో, ఉడ్బల్ జట్టు మొదట బాటింగ్ చేసి 10 ఓవర్లలో 8 వికెట్ల నష్టంతో 85 పరుగులు చేసింది.86 పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన సత్వార్ జట్టు 10 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 76 పరుగులు మాత్రమే చేసింది. దీంతో ఉడ్బల్ జట్టు 9 పరుగుల తేడాతో విజయం సాధించింది.ఈ టోర్నమెంట్‌ను బైండ్ల నర్సిములు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిరాగ్ పల్లి ఎస్.ఐ. రాజేందర్ రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.ఫైనల్లో గెలుపొందిన ఉడ్బల్ జట్టుకు 25,000 రూపాయలు బహుమతిగా ఇచ్చారు. రనర్‌గా నిలిచిన సత్వార్ జట్టుకు 15,000 రూపాయలు అందించారు.కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బుచ్చనెల్లి మాజీ మాణిక్ రెడ్డి, తీన్మార్ మల్లన్న, జహీరాబాద్ టీం ఇంచార్జ్ నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## ధర్గాను దర్శించుకున్న రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం

**కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు**




కొత్తూర్, సూర్య టుడే (జనవరి 24పవిత్ర పుణ్య క్షేత్రం హజరత్ జహంగీర్ పీర్ దర్గాను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం దర్శించు కున్నారు. షాద్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు కర్రోల్ల సురేందర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమల్లు చేపట్టే విధంగా బాబా ఆశీస్సులు అందరిపై ఉండాలి అని అన్నారు.ఈ కార్యక్రమానికి తాలూకా ఉపాధ్యక్షులు నేదునూరి శ్రీను, ఆయా మండల ఎస్సీ సెల్ అద్యక్షులు నాగిల్ల భాస్కర్, ఉమెంతల అనంతయ్య, కొస్గి యాదగిరి, రవి కుమార్, నాగి సాయులు, అనిల్, నరేందర్ సీనియర్ నేతలు కొమ్ము కృష్ణ, ప్రభు, జంగారి రవి, మాజీ సర్పంచ్ స్వామి, ఎర్రోళ్ల జగన్, జానిగ శివ రాజేందర్ పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ బాక్స్ బహుకరణ.




షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (జనవరి 24)మండలపరిధిలోని నిర్దవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పాఠశాల విద్యార్థుల గ్రామానికి అవసరాల నిమిత్తం గ్రామానికి చెందిన రొయ్యల జంగేశ్ 20వేల రూపాయల విలువ కలిగిన సౌండ్ బాక్స్, ఆంప్లి ఫైర్ ను బహు కరించారు. తండ్రి రొయ్యల తిరుపతయ్య జ్ఞాపకార్థం కుమారుడు రొయ్యల జంగేశ్ శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుని సమక్షంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెదురువెల్లి భాస్కర్ గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి,గ్రామ అధ్యక్షుడు కొత్త శ్రీశైలం, ఉపాధ్యక్షుడు ఖాజా పాషా,మాజీ ఉపసర్పంచ్ ఖాజా పాషా దిద్దుల జంగయ్య, దిద్దెల ముత్యాలు, కోడిగంటి నాగరాజు, సిల్వేర్ చంద్రయ్య, బంగ్ల మల్లయ్య, బడక తిరుపతయ్య, మున్నూరు శీను, మహమ్మద్ సిరాజ్, సయ్యద్ వాజిద్, ఢిల్లి నాగేష్, ఎర్గమోని మహలింగం, బాలకిషన్, దిద్దుల ప్రవీణ్, మోహిజ్ ఖాన్,జడ్పీహెచ్ఎస్ స్కూల్ హెడ్మాస్టర్ చంద్రశేఖర్ రెడ్డి,ఏ.కరుణాకర్ గౌడ్,స్కూల్ టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

సూర్య
తెలుగు దిన పత్రిక
శనివారం 25
జనవరి 2025

# ట్రంప్ దూకుడుపై తొలిదెబ్బ

## సియాటిల్ ఫెడరల్ కోర్టు కీలక నిర్ణయం- జన్మతః పౌరసత్వం రద్దును అడ్డుకున్న కోర్టు




వాషింగ్టన్,జనవరి24 అమెరికా అధ్యక్షుడిగా ఇటీవలే ప్రమాణం స్వీకారం చేసిన డొనాల్డ్ ట్రంప్ నిర్ణయానికి తొలిదెబ్బ తగిలింది. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా వచ్చే పౌరసత్వ హక్కు ను ట్రంప్ రద్దు చేసిన విషయం తెలిసిందే. దీనిపై అమెరికాలో సియాటిల్ ఫెడరల్ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఆ రద్దు ఆదేశాలను న్యాయమూర్తి అడ్డుకున్నారు. ఆ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ట్రంప్ నిర్ణయం రాజ్యంగ విరుద్ధమని పేర్కొన్నారు. జనవరి 20న యూఎస్ అధ్యక్షుడిగా ప్రమాణం స్వీకారం చేసిన వెంటనే ట్రంప్ పలు కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. పారిస్ ఒప్పందంతో పాటు డబ్ల్యూహెచ్‌వో నుంచి వైదొలగడం, ప్రభుత్వ ఉద్యోగుల ఇంటి నుంచి పని విధానాన్ని రద్దు చేయడం, ప్రభుత్వ నియామకాలపై నిషేధం, క్యాపిటల్ హిల్‌పై దాడిచేసిన వారికి క్షమాభిక్ష పెట్టడం, వలస వచ్చిన వారి పిల్లలకు జన్మతః వచ్చే పౌరసత్వ రద్దు నిర్ణయం ఉన్నాయి. దీంతో ట్రంప్ నిర్ణయంపై డెమెక్రాట్‌ల నేతృత్వంలోని వాషింగ్టన్, అరిజోనా, ఇల్లినాయిస్, ఓరేగాన్ రాష్ట్రాలు కోర్టును సియాటిల్ ఫెడరల్ కోర్టును ఆశ్రయించాయి. అమెరికా రాజ్యాంగం 14వ సవరణ ప్రకారం.. పౌరసత్వ చట్టం నిబంధనలకు ట్రంప్ ఆదేశాలు వ్యతిరేకమని వాదించాయి. అమెరికాలో పుట్టిన ఎవరికైనా పౌరసత్వం లభిస్తుందని న్యాయవాదులు వాదించారు. దీంతో సియాటిల్ డిస్టిక్ట్ జడ్జ్ జాన్ కాఫ్నర్.. జన్మతః పౌరసత్వ రద్దు కార్యనిర్వాహక ఆదేశాలను తాత్కాలికంగా నిలుపుదల వేస్తూ తీర్పు ఇచ్చారు. ఇక పౌరసత్వ రద్దుకు సంబంధించి ఇప్పటికే 22 రాష్ట్రాలు, పలు పౌరసంఘాలు కోర్టుల్లో పలు దావాలు వేశాయి.

## కామ్రేడ్ జంగయ్య మృతి తీరని లోటు

-ఆయన పార్థివ దేహానికి ఘనంగా నివాళులు
-సిపిఎం పార్టీ ఎనలేని సేవలు
నాయకులు వెంకటయ్య, సిహెచ్ సత్యం, గిరికాంత్



యాచారం సూర్య న్యూస్ ( జనవరి 24):.. మండల పరిధిలో చింతపట్ల గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ నాయకులు నకుమల్ల జంగయ్య గురువారం చింతపట్ల గేటు వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి, అందరికీ తెలిసింది. శుక్రవారం చింతపట్ల గ్రామంలో ఆయన అంతక్రియలు నిర్వహించారు. సిపిఎం పార్టీ నేతలు మండల కమిటీ సభ్యులు వెంకటయ్య, శాఖ కార్యదర్శి సిహెచ్ సత్యం, కుంటి రి గిరి, గిరి ప్రభాకర్ , మస్కు గణేష్, అచ్చన్న నరసింహ, అచ్చన్న రమేష్, మచ్చ జంగయ్య, మెతుకుపల్లి రమేష్, కోరింక రమేష్, కందుకూరి కుమార్ ఆయన ప్రార్థివ దేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నేతలు మాట్లాడుతూ.. ఆయన మరణం సిపిఎం పార్టీకి తీరని లోటుని గుర్తు చేశారు, రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరమన్నారు.

కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు సంతాపం...
నాకు మల్ల జంగయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరమని, ఆయన ప్రార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ మహిళా సంఘం అధ్యక్షురాలు అమృత సాగర్, కేసరి సాగర్, ఇటికాల లక్ష్మారెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, లిక్కి శ్రీనివాస్ రెడ్డి, లిక్కి సుధాకర్ రెడ్డి, లిక్కి గోవర్ధన్ రెడ్డి, వేణు, సింగారం వెంకటయ్య, లిక్కి నర్సింహారెడ్డి, కాకులారం జగన్, కాకులారం దాస్, కాకులారం గణేష్, కొండ మధుకర్ రెడ్డి, మస్కు శేఖర్, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గతంలో ఆయన భార్య నాకు మల్ల యాదమ్మ వార్డ్ మెంబర్ గా సేవలందించారని గుర్తు చేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతున్నారు. ఆయన భార్యకు కూతురుకి ఎల్లవేళలా ఆదుకుంటామని తెలియజేశారు. ఆయన మృతి పట్ల గ్రామ ప్రజలు, శోకసంద్రంలో మునిగిపోయారు.

## ప్రతి పేదోడికి.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి


-ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా కు ఉపాధి.. నిబంధనలు ఎత్తి వేయాలి
-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పెరుమండ్ల అంజయ్య డిమాండ్



యాచారం సూర్య న్యూస్ ( జనవరి 24):. అర్హులైన ప్రతి పేదోడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పేరుమండ్ల అంజయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ కార్యక్రమంలో భాగంగా... మండల పరిధిలో కురుమిద్ద గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఎంపిడిఓ నరేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న భూమిలేని నిరుపేదలకు ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా పథకంలో సంవత్సరాలు 12 వేలు ప్రకటించడం వారు అభినందనలు తెలియజేశారు. కానీ ముఖ్యమంత్రి మాట మార్చొద్దని అన్నారు, ఉపాదాని పథకానికి, జాబ్ కార్డుకు నిబంధనలు పెట్టకుండా ఇంద్రమ్మ భరోసా ఇవ్వాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు నిబంధనలు పెట్టకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజలందరిని చైతన్యం చేసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం సురేష్, మల్లయ్య, కుమార్, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## లోన్‌యాప్‌ల వలలో యువత పడవద్దు

అప్రమత్తంగా ఉండాలన్న పోలీసులు




హైదరాబాద్,జనవరి24: లోన్ యాప్‌ల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ సీఐ టి.నర్సింహరాజు(సూచించారు. లోన్ యాప్‌లో రుణాలు తీసుకొని వారి నుంచి వచ్చే వత్తిడితో డబ్బులు తిరిగి చెల్లించే పరిస్థితి లేక ఆత్మహత్య చేసుకున్న బాలానగర్ వినాయకనగర్‌కు చెందిన తరుణ్‌రెడ్డి కేసుపై విచారణ చేస్తున్నామని అన్నారు. ఈ ఘటనతో మేల్కొని ప్రజలు లోన్ యాప్‌లను ఆశ్రయించొద్దని హెచ్చరించారు. ప్రస్తుతంలో లెక్కకు మించిన కొన్ని సంస్థలు రుణాలు ఇస్తామ ని ఫోన్లు చేస్తూ ఆశచూపిస్తున్నారని, వారి ఉచ్చులో చిక్కుకున్నాక డబ్బులు ఇచ్చినట్టే ఇచ్చి పూర్తి డేటాను సంపాదించి రుణం ఇచ్చిన వారికి నరకం చూపిస్తున్నారని వివరించారు. ఫోన్లలో మనకు తెలియకుండా కొన్ని మెస్సేజ్‌లు, యాప్‌లు వస్తున్నాయని, వాటిని ఓపెన్ చేసిన మొత్తం డేటాను హ్యాక్ చేస్తున్నారని తెలిపారు. పిల్లలకు ఆండ్రాయిడ్ ఫోన్లు కొనిస్తే తప్పులేదు.. కానీ వారు ఏం చేస్తున్నారు.. ఫోన్‌లో ఏం చూస్తున్నారు.. సోషల్ మీడియాలో వచ్చే పోస్టింగ్‌లు, యాప్‌లపై తల్లీ తండ్రులు నిఘా పెట్టాలన్నారు. యాప్‌ల ద్వార డబ్బు పోయి న, హాకర్ల నుంచి లోన్ యాప్ నిర్వాహకుల నుంచి ఒత్తిళ్లు బెదిరింపులు వస్తే వెంటనే తమను ఆశ్రయించాలని సూచించారు.

## ప్రభుత్వ అభివృద్ధి పనులతో పల్లెల్లో పండగే..

అన్ని రంగాల్లోనూ సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి
మంత్రి కొలుసు పార్థసారథి



విజయవాడ,జనవరి24
కూటమి ప్రభుత్వ అభివృద్ధి పనులతో పల్లెల్లో పండగ వాతావరణం నెలకొందని.. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి అన్నారు. గురువారం నందిగామ నియోజకవర్గంలోని చందర్లపాడు మండలం, గుడిమెట్ల గ్రామ పంచాయతీ పరిధిలో రూ. 51 లక్షలతో పూర్తిచేసిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర గృహ నిర్మాణం; సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి.. నందిగామ శాసన సభ్యులు తంగిరాల సౌమ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి ప్రారంభించారు. తొలుత గుడిమెట్ల శివారు లక్ష్మీపురంలో హౌసింగ్
కాలనీ వరకు జిల్లా ప్రజాపరిషత్ నిధులు రూ. 15 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. అనంతరం మంత్రివర్యులు పలు సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు ముఖ్యమంత్రి నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోందని వివరించారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువ నేత లోకేష్ రాత్రనక పగలనకా కష్టపడుతున్నారని పేర్కొన్నారు. ప్లలెల్లో రహదారులు, డ్రైనేజీ తదితర వ్యవస్థలను ఆధునికీకరించడం వల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఒక పద్ధతి ప్రకారం, సమగ్ర ప్రణాళికతో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిపై నమ్మకంతో లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయన్నారు. గూగుల్, టీసీఎస్, రిలయెన్స్ వంటి పెద్ద సంస్థలతో చేసిన చర్చలు ఫలిస్తున్నాయని మంత్రి పార్థసారథి తెలిపారు.

## గోమతి నదీ కాలుష్యాన్ని మరచిపోతే ఎలా

సిఎం యోగిపై సమాజ్‌వాది నేత మండిపాటు

లక్నో,జనవరి24 యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌పై సమాజ్ వాది పార్టీ విరుచుకుపడింది. లక్నోలోని గోమతి నదిలో కాలుష్యాన్ని ఎత్తిచూపుతూ యమునా నది పరిశుభ్రతపై ఆప్ కన్వీనర్ కేజీవ్రాల్‌పై యోగి చేసిన విమర్శలను తిప్పికొట్టింది. బిజెపి కేవలం ప్రశ్నలు మాత్రమే సంధిస్తుందని, సమాధానం ఇవ్వదని ఎస్‌పి నేత ఫక్రుల్ హసన్ చాంద్ ధ్వజమెత్తారు. 2014లో గంగానది సహా దేశంలోని నదులన్నింటినీ ప్రక్షాళన చేస్తామని బిజెపి హామీ ఇచ్చిందని, యుపి ముఖ్యమంత్రి యోగి యమునా నది పరిశుభ్రతపై సంధించిన ప్రశ్నకు బిజెపియే సమాధానమివ్వాలని అన్నారు. ఈవిధంగా బిజెపి హామీలను వారే నిలదీస్తున్నారని అన్నారు. మురికి కాలువల డంప్‌తో లక్నోలోని గోమతి నది అపరిశుభ్రతకు సాక్ష్యంగా ఉందని ఎద్దేవా చేశారు.కాన్పూర్, లక్నోల్లోని నదుల్లో చేపలే మనుగడ సాధించలేకపోయాయని దుయ్యబట్టారు.

## గ్రామ సభలు, వార్డు సభల్లో గందరగోళం

యాదాద్రి భువనగిరి,జనవరి24
రాష్ట్రంలో గ్రామసభలు, వార్డు సభలు తీవ్ర గందరగోళం మధ్య కొనసాగుతున్నాయి. ప్రజా ప్రతినిధులు, అధికారుల అలసత్వంపై ప్రజలు తిరగబడుతున్నారు. తాజాగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ప్రజల నుంచి నిరసన సెగ ఎదురైంది. వివరాల్లోకి వెళ్తే..ఆత్మకూరు(ఎం)లో నిర్వహిం చిన ప్రజాపాలన గ్రామసభకు ముఖ్యఅతిథిగాబీర్ల ఐలయ్య హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పథకాల అమలు తీరుపై గ్రామస్తులు నిలదీశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. జాబితాలో ఉన్న పేర్లు చదవడం కాదు.. అర్హులైన వారి పేర్లను ఇప్పుడే ఇక్కడే గ్రామ సభలో ప్రకటించాలని నిలదీశారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళనకారులకు సర్దిచెప్పారు.

## యూజీసీ ముసాయిదాకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలి

హైదరాబాద్,జనవరి24 యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కొత్త నిబంధనలపై అనేక రాష్ట్రాలు నిరసన తెలుపుతున్నాయని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వినోద్ కుమార్ తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీలో కూడా యూజీసీ ముసాయిదాకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం వినోద్ కుమార్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. తమిళనాడు అసెంబ్లీ యూజీసీ నిబంధనలకు వ్యతిరేకంగా తీర్మానం చేసి పంపింది. ఫెడరల్ స్ఫూర్తిని మంట గలుపుతున్నారని తమిళనాడు సీఎం స్టాలిన్ కేంద్రప్రభుత్వంపై మండిపడ్డారు.

కేరళ సీఎం కూడా యూజీసీ ప్రతిపాదనలను వ్యతిరేకించారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షమైనప్పటికీ జేడీయూకి చెందిన బీహార్ సీఎం నితీష్ కుమార్ కూడా యూజీసీ ప్రతిపాదనలు వ్యతిరేకించారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సీఎం అయినప్పటికీ యూజీసీ ముసాయిదాపై స్పందించడం లేదు.

## సంపాదకీయం

# నిరంకుశ విధానాలను మొగ్గలోనే తుంచేయాలి !

ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేసి కనీసం 8 గంటల పని కాలాన్ని సాధించి మేడే జరుపుకుంటున్న వేళ ఇటీవల అందుకు భిన్నంగా కొందరు కార్పోరేట్లు చేస్తున్న వ్యాఖ్యలు దీనిని అవహేళన చేసేలా ఉన్నాయి. అంతెందుకు ఉద్యోగులను పని యంత్రాలుగా భావిస్తున్నారు. నిరంతరం ఊడిగం చేసేలా..ఇల్లూ వాకిలి వదిలేసి పనికే పరిమితం కావాలన్న వీరి నిరంకుశ ఆలోచన విధానాలను ఆదిలోను తుంచేయాలి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జరుగబోతున్న వేళ విపక్షాలు ఈ అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించాలి.

పనిచేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రతల లేకుండా, జీవితంలో ఉద్యోగం ఎప్పుడు ఊడుతుందో తెలియ కుండా చేస్తున్నారు. నిజానికి ఈ సమయంలో అయినా ఇక ఉద్యోగాలకు భద్రత కల్పించేలా, పనిగంటలు నిర్దేశించే లా కఠిన చర్యలకు ప్రభుత్వాలు ఉపక్రమించాలి. నిజానికి పనిచేసే ప్రదేశంలో మంచి వాతావరణం ఉంటే చెప్పకుండానే ఉద్యోగులు శ్రమిస్తుంటారు. ఇక అసలు విషయానికి వస్తే....వారానికి 90 పని గంటలు ఉండాలంటూ ఎల్ అండ్ టి ఛైర్మన్ ఎస్ఎన్ సుబ్రమణ్యన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఆయన దుర్మార్గపు వర్గ స్వభావాన్ని బట్టబయలు చేసాయి. 'ఇంట్లో కూర్చుని ఏం చేస్తారు? భార్యను ఎంతసేపు తదేకంగా చూస్తూ కూర్చుంటారు? ఆదివారం పూట కూడా పనిచేయించలేక పోతున్నందుకు బాధపడుతున్నాను' అని అయన అన్నారు. కొన్నాళ్ల క్రితం ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి కూడా ఇటువంటి వ్యాఖ్యలే చేసిన విషయం తెలిసిందే. వారానికి 70గంటలు పనిచేయాలని నారాయణమూర్తి అప్పట్లో చెప్పారు. ఇప్పుడు సుబ్రమణ్యన్ మరో 20 గంటలు అదనంగా కలిపి 90 గంటలు వారానికి పనిచేసి తీరాలంటున్నారు. అలా చేస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన చెబుతున్నారు. ఈ వ్యాఖ్యలపై కార్మికలోకం సహజంగానే ఆగ్రహిస్తోంది. ఇది పారిశ్రామిక విప్లవం తొలినాళ్లలో కనిపించిన బానిస మనస్తత్వానికి నిదర్శనం. దీనిని ఆదిలోనే అరికట్టాలి. కేంద్రం దీనిపై ఎలాంటి స్పందనా చూపలేదు.అందుకే విపక్షాలు పార్లమెంట్ సమావేశాల్లో దీనిని ప్రస్తావించి , ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారి మనస్తత్వాన్ని ఎండగట్టాలి. అవసరమైతే కార్మిక చట్టాలను బలోపేతం చేసేందుకు పూనుకోవాలి. పనిదినాలు, సెలవులు,కార్మిక చట్టాలు చట్టుబండలు అవుతున్న వేళ వీరు ఇలా రెచ్చిపోతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ఉద్యోగులను యంత్రాలుగా చూస్తున్నారు. భారతీయ కార్మికుల రక్త, మాంసాలను దోచుకోవడానికి పోటీ పడుతున్నారన్న భావన కలుగుతోంది. ఇలాంటి వారిని నిగ్గదీయాలి. ఇదే సమయంలో కార్మిక చట్టాలను సక్రమంగా అమలు చేస్తున్నారా లేదా అన్న ఆలోచన చేయాలి. ఐటి ఉద్యోగులే కాకుండా చిన్నాచితక కంపెనీలు, రియల్ ఎస్టేట్‌లో పనిచేస్తున్న దినసరి కూలీలు ఇప్పటికే వెట్టి చాకిరీ చేస్తున్నారు. ఇలాంటి వారి గురించి ఆరా తీయాలి. కార్పొరేట్ ప్రపంచంలో కూడా సుబ్రమణ్యన్ వ్యాఖ్యలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతుండటం గమనార్హం. హర్ష్ వర్ధన్ గోయెంకా, ఆనంద్ మహీంద్ర తదితరులు ఆ వ్యాఖ్యలలోని హేతుబద్ధతను తప్పు పట్టారు. కార్పొరేట్-మతశక్తుల కూటమిగా కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వం గుట్టుచప్పుడు కాకుండా పనిగంటలను పెంచేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా లేబర్‌కోడ్‌లను రూపొందిం చింది. ప్రస్తుతమున్న గరిష్ట పనివేళలను మార్చడానికి ఆ కోడ్‌లలో ప్రతిపాదించింది. కార్మిక సంఘాల నుండి తీవ్ర వ్యతిరేకత రావడంతో లేబర్ కోడ్‌లను ఇంకా నోట్గి÷ చేయలేదు. మరోవైపు వివిధ రాష్ట్రాల్లో ఉన్న కొన్ని బిజెపి ప్రభుత్వాలు కూడా పనిగంటలు పెంచేందుకు చట్టాలు తీసుకు రావడానికి చేస్తున్న ప్రయత్నాలను కార్మిక సంఘాలు అడ్డుకుంటున్నాయి. ఉత్పత్తిని పెంచడానికి, ఆర్థిక వృద్ధిని సాధించడానికి కార్మికులు ఎక్కువ గంటలు పని చేయాలని కొన్ని కార్పొరేట్ శక్తుల మాదిరిగానే ప్రభుత్వాలు కోరుకుంటుం డటం గమనార్హం. ఇది కార్మికుల రక్తమాంసాలతో కార్పొరేట్లకు లాభాలను వండి, వడ్డించే దుర్మార్గ చర్య! పనిగంటలు పెంచితే కార్మికులు గుండెపోటుతో మరణించే అవకాశం ఉందంటూ ప్రపంచ ఆరోగ్య సంస్థ చేసిన హెచ్చరిక ఈ సందర్భంగా గర్తించాలి. నిజానికి మనిషి పనిచేయడానికి కొన్ని గంటలు మాత్రమే అవకాశం ఉంటుంది. ఆ తరవాత విశ్రాంతి కూడా అంతే ముఖ్యం. కొంత ఉల్లాసం కూడా అవసరం. అలా చేయలేకపోతే మనిషి శరీరం పనిచేయదు. మెదడు ఆలోచించదు. మొద్దుబారి పోతుంది. నిజానికి దేశాభివృద్ధికి ఆటకం కలిగిస్తున్న అంశాలేమిటి? ప్రస్తుత సంవత్సరం జిడిపి 6.4 శాతానికి తగ్గుతుందని, నాలుగేళ్లలో ఈ స్థాయి పతనం ఎప్పుడూ లేదని జాతీయ గణాంకాల సంస్థ తెలిపింది. ప్రజల వద్ద కొనేందుకు డబ్బు లేకపోవడంతో దేశీయ మార్కెట్ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కుంటున్న ఫలితమిది. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న వారి వాస్తవ ఆదాయంలోఎటువంటి పెరుగుదల లేదు. దానికి తోడు ద్రవ్యోల్బణం వెంటాడుతోంది. నిరుద్యోగం ఏటికేడాది పెరుగుతూనే ఉంది. పెద్దనోట్ల రద్దు, జిఎస్‌టి ప్రభావాలు మార్కెట్‌ను వెంటాడుతూనే ఉన్నాయి. మరోవైపు కేంద్ర ప్రభుత్వం సామాజిక సంక్షేమ వ్యయాన్ని తగ్గిస్తోంది. రైతుల పంటలకు కనీస మద్దతు ధర లభించడంలేదు. ఉపాధిహామీ నిధుల్లోనూ కేంద్రం కోత పెట్టింది. కార్మికులు శ్రమించి అధికోత్పత్తి చేసినా మార్కెట్లలో కొనే నాధుడు లేని పరిస్థితి నెలకొంది. ఈ అస్తవ్యస్థ విధానాలు మారాలి. సరైన విశ్రాంతి, వినోదంతోనే కార్మికలోకం అసాధ్యమైన విజయాలను సైతం సుసాధ్యం చేస్తుందన్న నిజాన్ని పాలకవర్గాలు గుర్తించాలి. ఎనిమిది గంటల పని హక్కును పోరాడి సాధించుకున్న కార్మికవర్గం మళ్లీ అలాంటి పోరాటాలు చేసైనా దానిని నిలబెట్టుకోవాల్సిన అవసరాన్ని తాజా ఘటనలు గుర్తు చేస్తున్నాయి. ఈ క్రమంలో కేంద్రం ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలి. మనుషులను బానిసలుగా భావించే వర్గాలను గుర్తించి చీల్చి చెండాడాలి.

# రసభసగా మారిన గ్రామసభలు

**-అర్హులైన వారిని ఎంపిక చేయలేదని ఆందోళన**
**-అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలి**
**-స్పెషల్ ఆఫీసర్ రవినాథ్**
**-రైతు రుణమాఫీ పై అధికారులను నిలదీత**
**-చింతపట్లలో ఇండ్ల స్థలాలు పంచాలి**
**-ఆస్తి ధ్రువకిరణ పత్రం ఇవ్వాలని డిమాండ్.. చింతపట్ల గ్రామస్తులు**
**-ప్రజా సమస్యలు పరిష్కారం కోసం కృషి.. ఏడి సుజాత**







యాచారం సూర్య న్యూస్( జనవరి 24): ప్రజా పాలనలో అర్హులైన వారిని ఎంపిక చేయకుండా అనర్హులని గుర్తించారని గ్రామ సభలలో ప్రజలు ఆందోళనకు దిగారు. శుక్రవారం యాచారం మండలంలో ప్రజా పాలన షెడ్యూల్ ప్రకారం. చింతపట్ల, కురుమిద్ద, నానక్ నగర్, మొండి గౌరెల్లి, తాడిపత్రి గ్రామాలలో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం.. గ్రామ సభలలో ప్రభుత్వ సంక్షేమ పథకాల దరఖాస్తుల స్వీకరణ లో అధికారులపై వాగ్వాదానికి దిగారు. ఒక్కసారిగా గ్రామసభలు రసభసగా మారాయి. జాబితాలో పేర్లు లేకపోవడంతో ప్రజల్లో ఆందోళన కు దిగారు. మరొక్కసారి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు కోరారు. అర్హులైన వారు దరఖాస్తులు చేసుకునేందుకు ఆసక్తి చూపారు.

చింతపట్లలో రైతు రుణమాఫీ పై, అధికారులను కమ్యూనిస్టు నాయకులు నిలదీశారు. అర్హులైన పేద ప్రజలందరికీ ఇళ్ల స్థలాలు పంచాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు లేక అర్హులైన పేద ప్రజలు ఇంద్రమ్మ ఇండ్లు కట్టుకోవడం ఎలా అని ప్రశ్నించారు. అధికారులు సర్వే పారదర్శకంగా చేయలేదని ప్రజలు ఆరోపించారు. చింతపట్లలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని, అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని స్పెషల్ ఆఫీసర్ రవినాథ్ కు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సింగారం వెంకటయ్య, కాకులారా జగన్, లిక్కి గోవర్ధన్ రెడ్డి, కాకులారా వినతి పత్రం అందజేశారు.

ప్రజాపాలన నాలుగు రోజులుగా కొనసాగింది. ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందించేలా కృషి చేస్తామని స్పెషల్ ఆఫీసర్లు, మండల అధికారులు మండల ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజాపాలన కార్యక్రమం ప్రజా సమస్యల వెల్లువతో ముగిసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేసేవరకు ప్రజలు ఆశాభావంతోటి ఎదురుచూస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఎంపీ ఓ శ్రీలత, తహసిల్దార్ అయ్యప్ప, ఆర్ ఐ.. రామకృష్ణ, మురళి, సెక్రటరీ రవికుమార్ రెడ్డి, ఏఈ వసంత, రాజేశ్వర్, ఐకెపి నరసింహ, ఏసిపి రాజు, సీఐ ఏ నరసింహారావు, ఎస్సైలు మధు, సిబ్బంది, మండల అధికారుల సిబ్బంది, సెక్రటరీలు వివిధ పార్టీల నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# జామ్‌నగర్‌లో అతిపెద్ద డేటా సెటర్ ?

**రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ యోచన**

ముంబై,జనవరి24 దావోస్ సదస్సులో పలు దిగ్గజ కంపెనీలో భారత్‌లో డేటా సెంటర్‌ల ఏర్పాటుకు ఒప్పందాలు చేసుకున్నాయి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద డేటా సంటర్లకు ఒప్పందాలు జరిగాయి. ఇదే సమయంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను భారత్‌లో నిర్మించాలని చూస్తున్నారు. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో దీన్ని ఏర్పాటు చేయాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే నిజమైతే ఇదో పెద్ద విప్లవాత్మక అడుగుగా భావించాలి. దీని కోసం ఎన్విడియా నుంచి అధునాతన ఏఐ చిప్‌లను కొనుగోలు చేయనుంది. ఈ డేటా సెంటర్ మూడు గిగావాట్స్ సామర్థ్యంతో ఏర్పాటు కావచ్చని అంచనాలున్నాయి. ప్రపంచవ్యాప్తంగా టెక్ దిగ్గజ సంస్థలైన మైక్రోసాఫ్ట్, అమెజాన్, గూగుల్.. ఏఐ సేవల కోసం డేటా సెంటర్ సామర్థ్యాలను విస్తరించాలని చూస్తున్నాయి. దీని కోసం భారీగా ఖర్చు చేస్తున్నాయి. తాజాగా ఓపెన్ ఏఐ, సాఫ్ట్ బ్యాంక్, ఒరాకిల్ సంయుక్తంగా ఓ భారీ కృత్రిమ మేధ ప్రాజెక్టుకు సిద్ధమైన సంగతి తెలిసిందే.


స్టార్‌గేట్ ప్రాజెక్ట్ కోసం 500 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టే ప్రణాళికలను కూడా ప్రకటించాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని అంబానీ చూస్తుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీని నిర్మాణ పనులు అనుకొన్నట్లే ముందుకు సాగితే ప్రస్తుతం ఈ విభాగంలో భారత్ సామర్థ్యాలు పెరుగుతాయి. దేశంలో మొత్తం సామర్థ్యం గిగావాట్ కంటే తక్కువే ఉంది. కొత్త ప్రాజెక్ట్‌తో ఇది మూడింతలు పెరగవచ్చు. ఇది దేశానికి ప్రధాన మైలురాయిగా మారుతుంది.

భారత్‌లో కృత్రిమ మేధ కంప్యూటింగ్ మౌలిక వసతులతో పాటు ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం కోసం రిలయన్స్ ఇండస్ట్రీస్,

ఎన్విడియా గతేడాది అక్టోబర్‌లో చర్చలు జరిపాయి. ఇందుకోసం భారీ స్థాయిలో పెట్టుబడులు పెడతామని స్పష్టం చేశాయి.

# ఆధ్యాత్మిక పర్యాటకంగా భారత్

## మహాకుంభమేళాపై విదేశీయుల ఆసక్తి- భారీగా తరలి రావడంతో పెరిగిన ఆదాయం





ప్రయాగ్‌రాజ్,జనవరి24

144 ఏళ్ల తర్వాత ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభ మేళాకు ప్రపంచ నలుమూలల నుంచి పర్యాటకులు తరలివస్తున్నారు. దీంతో విదేశీ టూరిజంలో గణనీయమైన పెరుగుదల కనిపించింది. ముఖ్యంగా బారత్ లో జరిగే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అమెరికా, యూకే వంటి దేశాల నుంచి పర్యాటకులు పోటెత్తుతున్నారు. దీంతో భారత్ ఆధ్యాత్మిక పర్యాటకానికి కేంద్రంగా మారుతుందన్న సూచనలు కనిపిస్తున్నాయి. .ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహ కుంభమేళకు దేశంలోనే కాకుండా ప్రపంచ నలుమూలల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. దేశంలోని మతపరమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు యేటా మిలియన్ల మంది పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ప్రస్తుతం ప్రపంచ దేశాల నుంచి దేశంలోని ఆధ్యాత్మిక కార్యక్రమాకు పర్యాటకుల్లో 21.4 శాతం పెరుగుదల కనిపిస్తుంది. ప్రముఖ వీసా ప్రాసెసింగ్ ప్లాట్‌ఫాం అట్లీస్ నివేదికల ప్రకారం.. దాదాపు 48 శాతం ఆధ్యాత్మిక ప్రయాణ వీసా అప్లికేషన్లు మహా కుంభ్ వంటి పెద్ద ఈవెంట్‌లు, తీర్థయాత్రలకు లింక్ చేసినట్లు వెల్లడించింది. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న మహా కుంభమేళా.. ప్రపంచంలోని అతిపెద్ద మతపరమైన కార్యక్రమాల్లో ఒకటి. 42 మిలియన్ల మంది యాత్రికులు కుంభ్ మేళాకు వస్తారని అంచనా. 144 ఏళ్లకు ఒకసారి జరిగే ఈ కార్యక్రమం దేశీయ, అంతర్జాతీయ సందర్శకులకు, భక్తులకు బాగా కనెక్ట్ అయ్యింది. దీంతో జా, జఐ వంటి దేశాల నుంచి కూడా ఆధ్యాత్మిక పర్యాటకుల సంఖ్య కూడా ఎన్నో రెట్లు పెరిగింది. వీరిలో మంది ప్రామాణికమైన, జీవితాన్ని మార్చే అనుభవాల కోసం అన్వేషిస్తున్నారు. సహస్రాబ్ది ఆధ్యాత్మిక యాత్రికులలో 66? మంది మహిళలు ఈ మార్పుకు నాయకత్వం వహిస్తున్నారు. సాంప్రదాయ పర్యాటక కార్యకలాపాల కంటే ఆధ్యాత్మిక, అర్ధవంతమైన ఈవెంట్ల కోసం ఎక్కువ మంది యువత సెలవులను కేటాయిస్తున్నారు. ఆధ్యాత్మిక పర్యాటకంలో కనిపించిన ఈ కొత్త ట్రెండ్.. గ్రూప్ ట్రావెల్ పట్ల ఆసక్తిని పెంచుతోంది. సమూహ ఆధ్యాత్మిక అనుభవాల కోసం ఇన్‌బౌండ్ ప్రయాణం కోసం ఏకంగా అప్లికేషన్లు 35 శాతం పెరిగాయట. గ్రూప్ టూరిజంలో భాగంగా పర్యాటకులు పవిత్ర ప్రదేశాలను సందర్శించినప్పుడు.. అక్కడి ఆచారాల లో పాల్గొనేందుకు అసక్తి చూసుతున్నారు. ముఖ్యంగా భారత్ ఆధ్యాత్మిక పర్యాటకం గత కొన్నేళ్లుగా బాగా పుంజుకుంది. వారణాసి, రిషికేశ్ వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలు ఈ జాబితాలో ముందున్నాయి. ఇక్కడకు ప్రతి యేట మిలియన్ల మంది విదేశీ పర్యాటకులు వస్తుంటారు. గంగానది పక్కన ధ్యానం చేయడానికి, సాయంత్రం హారతి చూడటానికి అమితాసక్తి కనబరుస్తున్నారు. ఆధ్యాత్మిక పర్యాటకం అభివృద్ధికి అధికారులు కూడా తీర్థయాత్రల చుట్టూ ఉన్న మౌలిక సదుపాయాలు, వసతిని అప్‌గ్రేడ్ చేశారు.

ప్రపం చంలోని అన్ని ప్రాంతాల నుంచి ఆధ్యాత్మిక అన్వేషకులను స్వాగతించడానికి, మరిన్ని అనుభూ తులను అందించడానికి భారత ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుంది.మహా కుంభ్ వంటి అరుదైన కార్యక్రమాలకు రికార్డు స్థాయిలో పర్యా టకులను ఆకర్షించడం, దాని ఆధ్యాత్మిక వారసత్వంపై పెరుగుతున్న ప్రపంచ ఆసక్తి వల్ల.. భారత్ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మారనుంది.




## హాల్వా వేడుకలో విత్త మంత్రి నిర్మలమ్మ.. పూర్తి దశకు చేరుకున్న బడ్జెట్ తయారీ..



బడ్జెట్ తయారీలో భాగస్వాములైన అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హాల్వా తయారీలో పాల్గొన్న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్.. సంబంధిత అధికారులు, సిబ్బందిని అభినందించారు. అందరినీ పలుకరిస్తూ హాల్వా వడ్డించారు. హాల్వా తయారీ వేడుక ముగియడంతో ఆర్థికశాఖ పరిధిలో బడ్జెట్ తయారీలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది అందరూ నార్త్ బ్లాక్‌లోనే ఉండిపోతారు.
ఫిబ్రవరి ఒకటో తేదీన కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్.. పార్లమెంట్‌కు బడ్జెట్ సమర్పించిన తర్వాత వారు తమ ఇండ్లకు వెళతారు. కాగా, హాల్వా తయారీ కార్యక్రమంలో కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి, ఆర్థికశాఖ కార్యదర్శి తహిన్ కాంతా పాండే, ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శి అజయ్ సేథ్ తదితర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. 2021 నుంచి డిజిటల్ ఫార్మాట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ సమర్పిస్తుండటంతో బడ్జెట్ ముద్రణ నిలిచిపోయింది కానీ, సంప్రదాయ హాల్వా తయారీ వేడుక మాత్రం కొనసాగుతోంది.

## చిక్కిపోతున్న ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు..
### 1.88 బిలియన్ డాలర్లు డౌన్..!



రిజర్వ్ నిల్వలు మరింత తగ్గుముఖం పట్టాయి. ఈ నెల 17తో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 1.88 బిలియన్ డాలర్ల పతనంతో 623.983 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్బీఐ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ నెల పదో తేదీతో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 8.714 బిలియన్ డాలర్లు పతనమై 625.871 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్బీఐ వెల్లడించింది. కొన్ని వారాలుగా నిరంతరం భారత్ ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు పతనం అవుతూనే ఉన్నాయి. అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ పతనంతో బహిరంగ మార్కెట్‌లో మరింత పతనం కాకుండా ఆర్బీఐ జోక్యం చేసుకుని డాలర్లు విక్రయిస్తోంది.ఫారెక్స్ రిజర్వ్ నిల్వల్లో కీలకమైన ఫారిన్ కరెన్సీ అసెట్స్ ఈ నెల 17తో ముగిసిన వారానికి 2.878 బిలియన్ డాలర్లు పతనమై 533.133 బిలియన్ డాలర్లకు చేరుకుంది. గోల్డ్ రిజర్వ్ 1.063 మిలియన్ డాలర్లు పుంజుకుని 68.947 బిలియన్ డాలర్ల వద్ద స్థిర పడింది. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్డీఆర్ఎస్) ఒక మిలియన్ డాలర్లు పెరిగి 17.782 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఇక అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్)లో భారత్ నిల్వలు 74 మిలియన్ డాలర్లు పెరిగి 4.122 బిలియన్ డాలర్ల వద్ద స్థిర పడ్డాయి.

## బుల్లిష్‌గా బంగారం..



బులియన్ మార్కెట్‌లో బంగారం బుల్ పరుగులు తీస్తోంది. శుక్రవారం వరుసగా ఎనిమిదో రోజు 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.200 వృద్ధితో ఫస్ట్‌టైం రూ.83 వేల మార్క్‌ను దాటేసింది. అంతర్జాతీయ మార్కెట్‌లో అనిశ్చితుల నేపథ్యంలో శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం ధర రూ.200 పెరిగి రూ.83,100లతో తాజా జీవిత కాల గరిష్ట రికార్డు నమోదు చేసింది. గురువారం 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.82,900 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే.శుక్రవారం లాభాలతో దేశీయ బులియన్ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర జీవిత కాల గరిష్టాన్ని తాకిందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమోడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ చెప్పారు. అమెరికా అధ్యక్షుడిగా ఈ నెల 20న బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ వివిధ దేశాల వస్తువుల దిగుమతులపై విధించే సుంకాలు, ఇతర విధానాలపై అనిశ్చితి నేపథ్యంలో పెట్టుబడులకు బంగారం స్వర్గధామంగా మారిందని సౌమిల్ గాంధీ తెలిపారు. 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.200 వృద్ధితో రూ.82,700 జీవిత కాల గరిష్టాన్ని తాకింది. గురువారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.82,500 వద్ద ముగిసింది.

## సిక్సర్లతో విరుచుకుపడ్డ రోహిత్ శర్మ



భారత వన్డే, టెస్టు కెప్టెన్ రోహిత్ శర్మ ఫామ్‌లోకి వస్తున్నాడు. తాజాగా జమ్మూ కశ్మీర్‌లో ముంబైలో జరుగుతున్న రంజీ ట్రోఫీలో సిక్సర్లతో రోహిత్ రెచ్చిపోయాడు. తనను తొలి ఇన్నింగ్స్‌లో ఔట్ చేసిన ఉమర్ మిర్ బౌలింగ్‌లో తన ట్రేడ్ మార్క్ పుల్ షాట్ ఆడాడు. రోహిత్ కళ్లు చెదిరేలా సిక్సర్ బాదడంతో స్టేడియంలోని అభిమానులు పులకరించిపోయారు. కేరింతలు కొడుతూ రోహిత్‌కు మద్దతు పలికారు. దీంతో మరింత జోష్‌లోకి వచ్చిన రోహిత్.. ప్రత్యర్థి బౌలర్లను కాసేపు ఆటాడుకున్నాడు. 35 బంతుల్లో 28 పరుగులు చేసిన రోహిత్.. రెండు బౌండరీలు, మూడు టవరింగ్ సిక్సర్లు నమోదు చేశాడు. అయితే ఆ జోరును చివరి కంటా కొనసాగించలేకపోయాడు. యుద్వీర్ సింగ్ బౌలింగ్‌లో ఆబిద్ ముస్తాఖ్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. ఏదేమైనా తొలి ఇన్నింగ్స్‌లో మూడు పరుగులతో తుస్సుమనింపించిన రోహిత్.. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం అభిమానులను అలరించాడు. తాజాగా రోహిత్ సిక్సర్లు కొడుతున్న వీడియోను అభిమానులు వైరల్ చేశారు. షేర్లు, కామెంట్ల, లైకులతో సోషల్ మీడియాను షేక్ చేస్తున్నారు. ఇక రెండో ఇన్నింగ్స్‌లోనూ ముంబై బ్యాటర్లు విఫలమయ్యారు. లంచ్ విరామానికి 22 ఓవర్లలో 5 వికెట్లకు 86 పరుగులను ముంబై చేసింది. యశస్వి జైస్వాల్ (51 బంతుల్లో 26, 4 ఫోర్లు) శుభారంభాన్ని యూస్ చేసుకోలేకపోయాడు. శ్రేయస్ అయ్యర్ మరోసారి విఫలమయ్యాడు. తొలి ఇన్నింగ్స్‌లో 11 పరుగులు చేసిన అయ్యర్.. రెండో ఇన్నింగ్స్‌లో 17 పరుగులకే ఔటయ్యాడు. ఇక లెఫ్టార్మ్ బ్యాటర్ శివందూబే అయితే ఘోరంగా విఫలమయ్యాడు. రెండు ఇన్నింగ్స్‌లోనూ ఖాతా తెరవలేకపోయాడు. రంజీ ట్రోఫీ గ్రూప్ ఏ, ఎలైట్ డివిజన్‌లో భాగంగా జరుగుతున్న మ్యాచ్‌లో ముంబై ఎదురీదుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో ముంబై 120 పరుగులకే కుప్పకూలగా, జమ్మూకశ్మీర్ 206 పరుగులు చేసింది. దీంతో కీలకమైన 86 పరుగుల ఆధిక్యం లభించింది. రెండో ఇన్నింగ్స్ లంచ్ విరామం వరకు ముంబై సరిగ్గా 86 పరుగులు చేయడంతో ప్రస్తుతం స్కోర్లు సమమయ్యాయి. వీలైనంత ఎక్కువ సేపు బ్యాటింగ్ చేసి జమ్ముకశ్మీర్‌కు ఎక్కువ టార్గెట్ విధించాలని ముంబై అభిమానులు కోరుకుంటున్నారు. ఇక ఇప్పటికే రిటైర్మెంట్ ఏజ్‌కి వచ్చేసిన రోహిత్‌కి ఛాంపియన్స్ ట్రోఫీలో రాణించడం తప్పనిసరి అని తెలుస్తోంది. ఇక్కడా విఫలమైతే తను టీమిండియాలో చోటును మర్చిపోవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఏదేమైనా రోహిత్ కెరీర్ ఎండింగ్‌కి వచ్చినట్లు కనిపిస్తోంది. ప్రతిష్టాత్మక బోర్డర్- గావస్కర్ ట్రోఫీ సిరీస్‌లో రోహిత్ వైఫల్యాల పరంపర కొనసాగింది. ఈ సిరీస్‌లో మూడు టెస్టుల్లో కలిపి 5 ఇన్నింగ్స్‌లు ఆడిన హిట్ మ్యాన్ కేవలం 31 పరుగులు మాత్రమే చేశాడు. రోహిత్ చివరగా ఆడిన బాక్సింగ్ డే టెస్టులో ఏరి కోరి మరి తన ఓపెనింగ్ పొజిషన్ లోకి వచ్చిన రోహిత్ కేవలం ఐదు బంతులకే ఔటయ్యాడు. జట్టులోతన బ్యాటింగ్ స్థానం గురించి యువ క్రికెటర్ శుభమాన్ గిల్‌ను టీమ్ నుంచి తప్పించారు. నిజానికి ఫుల్ షాట్ ఆడటంతో దిట్ట అయిన రోహిత్.. అదే ఫుల్ షాట్ ఆడుతూ ఔట్ కావడం అతని ఫామ్ లేమిని సూచిస్తోందని దిగ్గజ క్రికెటర్లు మండి పడుతున్నారు. ఇక ఈ టెస్టులో కెప్టెన్సీ వైఫల్యాలపై కూడా అసహనం వ్యక్తం చేశారు.

## శతకంతో చెలరేగిన శార్దూల్ ఠాకూర్



లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ముంబై..శార్దూల్ ఠాకూర్‌తో రెండో ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ దిశగా సాగుతోంది. ఇప్పటికే ముంబై ఆధిక్యం 188 పరుగులకు చేరింది.

ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ 2024-25లో టీమిండియా పేస్ ఆల్‌రౌండర్, ముంబై క్రికెటర్ శార్దూల్ ఠాకూర్ జోరు కొనసాగుతోంది. జమ్మూ కశ్మీర్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో శార్దూల్ ఠాకూర్ శతకంతో చెలరేగాడు. రెండో ఇన్నింగ్స్‌లో 101 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డ జట్టును శార్దూల్ ఠాకూర్ మరోసారి ఆదుకున్నాడు. 105 బంతుల్లో 15 ఫోర్లతో సెంచరీ నమోదు చేశాడు. తొలి ఇన్నింగ్స్‌లోనూ శార్దూల్ ఠాకూర్ 51 పరుగులు చేసిన విషయం తెలిసిందే. శార్దూల్ సెంచరీతో ముంబై భారీ స్కోర్ దిశగా సాగుతోంది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 67 ఓవర్లలో 7 వికెట్లకు 274 పరుగులు చేసింది. శార్దూల్ ఠాకూర్(119 బంతుల్లో 17 ఫోర్లతో 113) సెంచరీతో రాణించగా.. తనూష్ కోటియన్(119 బంతుల్లో 6 ఫోర్లతో 58 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. ఈ ఇద్దరూ ఇప్పటికే 8వ వికెట్‌కు 173 పరుగులు అజేయంగా జోడించారు. యశస్వి జైస్వాల్(26), రోహిత్ శర్మ(28) రాణించారు. జమ్మూ కశ్మీర్ బౌలర్లలో ఆకిబ్ నబీ(3/69) మూడు వికెట్లు తీయగా.. ఉమన్ నజీర్ మిర్(2/76), యుధ్వీర్ సింగ్(2/63) రెండేసి వికెట్లు తీసారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై తొలి ఇన్నింగ్స్‌లో 120 పరుగులకే ఆలౌటైంది. శార్దూల్ ఠాకూర్(57 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సులతో 51), తనూష్ కోటియన్(36 బంతుల్లో 5 ఫోర్లతో 26) మినహా అంతా విఫలమయ్యారు. రోహిత్ శర్మ(3), యశస్వి జైస్వాల్(4), అజింక్యా రహనే(12), శ్రేయస్ అయ్యర్(11), శివమ్ దూబే(0) దారుణంగా విఫలమైన వికెట్‌పై 8వ స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన శార్దూల్ ఠాకూర్.. తనూష్ కోటియన్‌తో కలిసి 8వ వికెట్‌కు 63 పరుగులు జోడించాడు. జమ్మూ కశ్మీర్ రెండో ఇన్నింగ్స్‌లో 41.3 ఓవర్లలో 206 పరుగులకు ఆలౌటైంది. ముంబై బౌలర్లలో మోహిత్ అవస్థి(5/52) ఐదు వికెట్లు తీయగా.. శార్దూల్ ఠాకూర్(2/39), శామ్స్ ములానీ(2/61) రెండేసి వికెట్లు పడగొట్టారు. శివమ్ దూబేకి ఓ వికెట్ దక్కింది. 86 పరుగుల

## తెరపైకి సౌరవ్ గంగూలీ బయోపిక్..




టీమిండియా అత్యుత్తమ కెప్టెన్లలో సౌరవ్ గంగూలీ అని చెప్పవచ్చు. అతను భారత క్రికెట్ జట్టు రూపు రేఖలన్నీ మార్చేశాడు. మహేంద్ర సింగ్ ధోని, యువరాజ్ సింగ్, వీరేంద్ర సెహ్వాగ్, హర్భజన్ వంటి స్టార్ ప్లేయర్లను జట్టులోకి తీసుకొచ్చాడు. గంగూలీ కెప్టెన్సీలోనే భారత జట్టు దూకుడు నేర్చుకుంది. విదేశీ గడ్డపై సత్తా చాటింది. ఇలా ఆటగాడిగా, నాయకుడిగా భారత క్రికెట్ జట్టు కు సేవలు అందించిన సౌరవ్ గంగూలీ జీవితంపై ఓ సినిమా తెరకెక్కనుంది. బాలీవుడ్ ప్రముఖ నటుడు రాజ్‌కు మార్ రావ్ దాదా పాత్రను పోషించవచ్చని తెలుస్తోంది.ఈ ట్యాలెంటెడ్ నటుడు రీసెంట్‌గా స్త్రీ 2 సినిమాలో ప్రధాన పాత్ర పోషించాడు. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మొత్తం 800 కోట్ల రూపాయల వసూళ్లు సాధించి ఎన్నో రికార్డులను బద్దలు కొట్టింది. ఇక గతేడాది ప్రముఖ పారిశ్రామికవేత్త, బొల్లాంట్ ఇండస్ట్రీస్ వ్యవస్థాపకుడు శ్రీకాంత్ బొల్లా జీవితం ఆధారంగా తెరకెక్కిన శ్రీకాంత్ సినిమాలో రాజ్ కుమార్ రావు అద్భుతంగా నటించాడు. ఈ నేపథ్యంలోనే భారత జట్టులో దాదాగా పేరొందిన సౌరవ్ గంగూలీ బయోపిక్‌లో ఈ స్టార నటుడు నటించవచ్చని ప్రచారం జరుగుతోంది. గంగూలీ జీవితంపై రూపొందుతున్న ఈ చిత్రాన్ని లవ్ రంజన్ నిర్మించబోతున్నారని తెలుస్తోంది. విక్రమాదిత్య మోత్వానే ఈ చిత్రానికి దర్శకత్వం వహించవచ్చు. 2021లో ఈ బయోపిక్‌ని స్వయంగా ఆయనే ప్రకటించారు. రాజ్‌కుమార్ రావు కంటే ముందు, సౌరవ్ గంగూలీ బయోపిక్ రేసులో నటించేందుకు ఇద్దరు బాలీవుడ్ సూపర్ స్టార్ల పేర్లు ప్రముఖంగా వినిపించాయి. అతను కూడా టించేందుకు అధికారికంగా సంతకం కూడా చేశాడు. కానీ తర్వాత కొన్ని కారణాల వల్ల ఆయుష్మాన్ తప్పుకున్నాడు. దీని తర్వాత రణబీర్ కపూర్ పేరు లైన్ లోకి వచ్చింది. ఓ సినిమా ప్రమోషనలో గంగూలీతో కలిసి కనిపించాడీ చాక్లెట్ బాయ్. దీంతో దాదాగా రణ్ బీర్ నే యాక్ట్ చేస్తాడని ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు అనూహ్యంగా రాజ్ కుమార్ రావ్ పేరు తెరపైకి వచ్చింది.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
శనివారం 25
జనవరి 2025

# పతిదాన్ని చివరిగా భావించే దశలో ఉన్నా సమంత

తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో స్టార్ నటి సమంత ఒకరు. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో వచ్చిన సిటాడెల్ వెబ్ ప్రాజెక్ట్‌తో బిజీగా మారిన ఈ బ్యూటీ.. విడుదల తర్వాత రిలాక్సేషన్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. ఇప్పుడు మళ్లీ చాలా కాలం తర్వాత బిజీగా మారిపోయారు. వరుస ఈవెంట్స్‌లో పాల్గొంటూ అభిమానులను అలరిస్తున్నారు. అయితే, జీవితంలో ప్రతి దాన్ని చివరిదిగా భావించే దశలో తాను ఉన్నానని సామ్ తాజాగా తెలిపారు. ఈ మేరకు ఓ ఆంగ్ల మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా సామ్ మాట్లాడుతూ.. సాధారణంగా ఉండే సినిమాలను ఎన్నో అంగీకరించొచ్చన్నారు. తాను మాత్రం కచ్చితంగా ప్రేక్షకులపై ప్రభావాన్ని చూపే వాటినే ఎంపిక చేసుకుంటున్నట్లు తెలిపారు. వంద శాతం నమ్మితేనే ఆ పాత్రలను చేస్తానని, లేకపోతే చేయలేనని తెలిపారు. సవాలుగా అనిపించే పాత్రలనే ఎంపిక చేసుకుంటున్నట్లు వెల్లడించారు. రాజ్ అండ్ డీకే ఎక్కువగా సవాలుగా అనిపించే పాత్రలనే రూపొందిస్తున్నారని.. వారితో వర్క్ చేయడం తనకు ఎంతో సంతృప్తిగా ఉంటుందని సామ్ చెప్పుకొచ్చారు. గొప్ప సినిమాలో నటించాననే ఫీల్ రాకపోతే వర్క్ చేయలేనని సామ్ వివరించారు. విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత. ఈ సినిమా తర్వాత తెలుగులో మళ్లీ కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదు. ప్రస్తుతం తన కొత్త వెబ్ సిరీస్ %ఋన్ దీఖ్ఘఫ్త్రమ్ఖఅం% వెబ్ సిరీస్ షూట్‌లో జాయిన్ అయింది.




# షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ది ఫ్యామిలీ మ్యాన్-3




ఓటీటీ ప్రియులకు పరిచయం అక్కర్లేని వెబ్ సిరీస్‌లలో 'ది ఫ్యామిలీ మ్యాన్' ఒకటి. మనోజ్ బాజ్‌పాయ్, ప్రియమణి లీడ్ రోల్‌లో నటించిన ఈ సిరీస్ రెండు భాగాలుగా వచ్చి అమెజాన్ ప్రైమ్‌లో రికార్డులు నమోదు చేసింది. స్పై, థ్రిల్లర్‌గా వచ్చిన ఈ సిరీస్‌ను దర్శకద్వయం రాజ్ డీకే తెరకెక్కించారు. ఈ వెబ్ సిరీస్ షూటింగ్ గత ఏడాది మేలో ప్రారంభమైన విషయం తెలిసిందే. తాజాగా ఈ సిరీస్ షూటింగ్ కంప్లీట్ చేసుకున్నట్లు రాజ్ డీకే ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ మ్యాన్ టీమ్‌తో దిగిన ఫొటోలను పంచుకున్నారు. ఈ ఫొటోలలో సమంత కూడా ఉండడం విశేషం. ఫస్ట్ సీజన్ టెర్రరిజం బ్యాక్‌డ్రాప్‌లో రాగా.. సెకండ్ సీజన్ శ్రీలంక రెబల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చి హిట్ అందుకుంది. ఇక సెకండ్ సీజన్‌లో సమంత లీడ్ రోల్‌లో నటించడం విశేషం. అయితే 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' ఎక్కడైతే పూర్తైందో అక్కడి నుంచే 'ది ఫ్యామిలీ మ్యాన్ 3' మొదలవుతుందని మేకర్స్ తెలిపారు.

# కాంచన 4లో

## ఆ ఇద్దరు హీరోయిన్లకు ఛాన్స్



హార్రర్ కామెడీ జోనర్ సినిమాలకు దక్షిణాదితోపాటు ఉత్తరాది ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ ఉంటుందని తెలిసిందే. ఇదే జోనర్‌లో సూపర్ క్రేజ్ సంపాదించుకున్న ఫ్రాంఛైజీ కాంచన. టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రాఘవా లారెన్స్ కాంపౌండ్ నుంచి ఈ ఫ్రాంఛైజీలో ఇప్పటికే మూడు పార్టులు రాగా.. ఇప్పుడిక కాంచన 4 టైం కూడా వచ్చేసింది. ఈ చిత్రంలో పూజాహెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయని తెలిసిందే. అంతేకాదు బీటౌన్ డ్యాన్సింగ్ క్వీన్ నోరా ఫతేహి కూడా ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తుందని మరో అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ విషయాన్ని నిర్మాత మనీశ్ షా ప్రకటించాడు. ఈ చిత్రాన్ని గోల్డ్ మైన్ ఫిలిమ్స్ తెరకెక్కించనుంది. ఈ సినిమాకు సంబంధించిన నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణులను ఫైనల్ చేయాల్సి ఉందని ఇప్పటికే ఓ చిట్‌చాట్‌లో చెప్పాడు మనీశ్ షా. కాంచన 4 జనవరి లేదా ఫిబ్రవరి 2025లో సెట్స్‌పైకి వెళ్లనుందని.. హిందీ, తమిళం, తెలుగు, మలయాళ భాషల్లో తెరకెక్కించబోతున్నామని చెప్పారు. ఈ మూవీ రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో రాబోతుందని ఇన్‌సైడ్ టాక్. కాంచన 4 గురువారం ప్రారంభమైంది. థియేటర్లలో విడుదలైన ఎనిమిది వారాల తర్వాత డిజిటల్ విడుదల అవుతుందని మనీష్ షా స్పష్టం చేశారు. హిందీ వెర్షన్ కూడా జాతీయ స్థాయిలో విడుదలవుతుందన్నారు మనీశ్ షా. కాంచన సిరీస్‌కు హిందీలో కూడా మంచి క్రేజ్ ఉంది.



# సైఫ్ అలీఖాన్ నిందితుడి కస్టడీ పొడిగింపు



బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడి చేసిన కేసులో నిందితుడు మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహజాద్ పోలీస్ కస్టడీని మరో ఐదు రోజులు పొడిగించారు. షెహజాద్ పోలీస్ కస్టడీ శుక్రవారంతో ముగియడంతో బాంద్రా పోలీసులు అతడిని ముంబై కోర్టులో ప్రవేశపెట్టారు. నిందితుడి నుంచి మరిన్ని రాబట్టాల్సి ఉందని, కాబట్టి అతడి కస్టడీని మరో వారం రోజులు పొడిగించాలని కోరారు. దాంతో కోర్టు అతడి పోలీస్ కస్టడీని మరో ఐదు రోజులు పొడిగించింది. ఈ నెల 29 వరకు నిందితుడి పోలీస్ కస్టడీని పొడిగిస్తున్నట్లు పేర్కొన్నది. కాగా ఈ నెల 16న బంగ్లాదేశ్‌కు చెందిన మహ్మద్ షరీఫ్ ఇస్లాం సెహజాద్ దొంగతనం కోసం బాంద్రాలోని సైఫ్ అలీఖాన్ ఇంట్లో చొరబడ్డాడు. అదిచూసి సైఫ్ అలీఖాన్ అతడిని పట్టుకోగా చేతిలో ఉన్న కత్తితో అతడిపై దాడి చేశాడు. ఈ ఘటనలో సైఫ్ ఛాతీలో, వీపులో కత్తిగాట్లు పడ్డాయి. దాంతో సైఫ్ అతడిని విడిచిపెట్టాడు. అనంతరం కుటుంబసభ్యులు సైఫ్ అలీఖాన్‌ను ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత కోర్టులో హాజరుపర్చారు. కోర్టు ముందుగా వారం రోజుల పోలీస్ కస్టడీ విధించింది. ఆ పోలీస్ కస్టడీ నేటితో ముగియడంతో పొడిగింపు కోరుతూ ఇవాళ మరోసారి కోర్టులో హాజరుపర్చారు. దాంతో కోర్టు అతడి పోలీస్ కస్టడీని మరో ఐదు రోజులు పొడిగించింది. కాగా మహ్మద్ షరీఫ్ ఉల్ ఇస్లాం సెహజాద్ ఏడు నెలల క్రితమే మేఘాలయలోని డౌకీ నది దాటి భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించినట్లు పోలీసులు గుర్తించారు. అతడు భారత్‌లో విజయ్‌దాసుగా పేరు మార్చుకుని నివసిస్తున్నట్లు వెల్లడించారు.



# జాన్వీతో పుష్ప-3లో స్పెషల్ సాంగ్..!

దేవర సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైనా అతిలోక సుందరి శ్రీదేవి కూతురు, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్. అయితే ఈ సినిమా ఆమెకి డ్రీమ్ కాలేకపోయింది. ఆమె పాత్రకు సినిమాలో పెద్ద స్కోప్ లేకపోవడంతో సినీ ప్రేమికులు తీవ్ర నిరాశకు గురయ్యారు. కాగా, ఆమె సొగసు, డాన్సులకు మాత్రం ఫిదా అయిపోయారు. ప్రస్తుతం ఆమె బాలీవుడ్ ప్రాజెక్ట్స్ తో పాటు చరణ్-బుచ్చి బాబు కాంబినేషన్ లో తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాలో నటిస్తున్నారు. ఇదిలా ఉండగానే టాలీవుడ్ కి చెందిన ఓ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జాన్వీపై కన్నేశాడు. ఏమైందని ఆశ్చర్యపోతున్నారా? ఇంతకీ ఏం జరిగిందంటే..సినిమా టికెట్‌లు. సుకుమార్, అల్లు అర్జున్, దేవి శ్రీ ప్రసాద్ ఈ ముగ్గురి కాంబినేషన్ లో పాన్ ఇండియన్ షేక్ చేసిన ఫ్రాంచైజీ 'పుష్ప'. పుష్ప 1 సినిమాలో 'ఊ అంటావా.. ఊఊ అంటావా' అనే స్పెషల్ సాంగ్ తో సమంత ఉర్రూతలూగించా, 'పుష్ప 2'లో శ్రీలీల 'కిస్సిక్'మనిపించింది. ఈ నేపథ్యంలోనే ఓ ఆంగ్ల మీడియా ఛానెల్ 'పుష్ప' మ్యూజిక్ డైరెక్టర్ దేవి శ్రీ ప్రసాద్ తో మాట్లాడుతూ 'పుష్ప 3'లో స్పెషల్ సాంగ్ ఎవరు చేయనున్నారని ప్రశ్నించాడు.

# ఏదీ రాసుకుంటారో రాసుకోండి : సారా అలీఖాన్



బాలీవుడ్ నటి, సైఫ్ అలీ ఖాన్ కూతురు సారా అలీ ఖాన్ ఎప్పుడు హాట్ టాపిక్ గా నిలుస్తుంటుంది. ఆమె నటన పరంగా పర్వాలేదు. సోషల్ లైఫ్ లో మాత్రం అల్వేస్ ట్రెండింగ్. ఆమె జెన్ జీ నటి. ఆమె బిహేవియర్ కూడా అలాగే ఉంటుంది. పార్టీస్, ఫ్రెండ్స్, ట్రిప్స్, యాక్సెంట్ అని డిఫరెంటే. ఈ నేపథ్యంలోనే ఆమె డేటింగ్ లైఫ్ పై అనేక వార్తలు ప్రచారం అవుతుంటాయి. మరి తాజాగా ఓ ఆసక్తికర ఘటన జరిగింది. అదేంటంటే..సారా అలీ ఖాన్ ఎంత పెద్ద మహాశివుడి భక్తురాలో ఆమె ఫాలోయర్స్ కి బాగా తెలుసు. ఆమె తరుచుగా కేదార్నాథ్ ఆలయాన్ని సందర్శించే విషయం తెలిసిందే. ఇటీవలే ఏపీలోని శ్రీశైల మల్లిఖార్జున స్వామిని కూడా దర్శించుకున్నారు. ఇదంతా పక్కనా పెడితే.. ఆమె యాక్టర్ అరుణ్ బజ్వా ప్రతాప్ తో కేదార్నాథ్ వెళ్లిన ఫోటోలు ఇంటర్నెట్ లో సంచలనం సృష్టించాయి. వీళ్లిద్దరు స్నేహితులు మాత్రమే కాదు డేటింగ్ లో ఉన్నారని గుసగుసలు వినిపించాయి. ఇది ఇలా ఉండగానే రాజస్థాన్ లో వీరిద్దరూ ఒకే ప్రదేశంలోని ఫోటోలని వేరువేరుగా షేర్ చేశారు. దీంతో ఈ వార్తలకు మరింత ఊపు వచ్చింది. ఎవరు చేయాల్సిన పనిపై వారు దృష్టి సారించడం మంచిదే. నేను కూడా నేను చేయాల్సిన పనిపై దృష్టి సారిస్తున్న" అన్నారు. మరికొందరు ఆయన వార్తలను ఖండించలేదు కాబట్టి.. వాళ్లిదరు డేటింగ్ లో ఉన్నా వార్తలు నిజమే అంటూ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

Printed Published and owned by Polagoni Rajesh Printed at PMRPublications, Ranga Reddy (Dist), Telangana 50150. at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh. www.sai suryaadaily.com